# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

సోమవారం 19, జూన్ 2023 | 16 పేజీలు


## దేశంలో సస్యశ్యామలంగా ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ



**నీరే జీవనధారం నీరు లేకుంటే జీవనమే ప్రశ్నార్థకం**

**మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికి మంచినీరు**

**కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో నీళ్లు మత్తడి దునుకుతున్నవి**

**రైతులకు కరెంటు బిల్లు, నీటి పన్ను భూమిశిస్తూ లేదు**

**రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**

కరీంనగర్ ప్రభాతవార్త: భారతదేశంలో సస్యశ్యామలంగా ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి పల్లెకు, గ్రామాలకు నాణ్యమైన త్రాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలంలోని ఎలగందల్ ఫిల్టర్ బెడ్ వద్ద నిర్వహించిన తెలంగాణ మంచినీళ్ల పండుగ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.

2 లో..

## కేసీఆర్ బహిరంగ చర్చకు సిద్ధమా..?

- తెలంగాణ అభివృద్ధి, అప్పులు, హామీలపై శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా..?
- కాంగ్రెస్‌కు 45 సీట్లు వస్తాయనడం పెద్ద జోక్
- డిపాజిట్ల గల్లంతైన పార్టీకి సీట్లెలా వస్తాయి..?
- కాంగ్రెస్ అభ్యర్థులను డిసైడ్ చేసేది కేసీఆరే
- కరీంనగర్‌లో పార్టీ కార్యకర్తలతో కలిసి టిఫిన్ బైఠక్ సమావేశంలో పాల్గొన్న బండి సంజయ్



2లో...




# దేశంలో సస్యశ్యామలంగా ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ





మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం రాకముందు సమైక్య రాష్ట్రంలో నీళ్ల కోసం అరిగోస పడ్డామని, గోదావరి ప్రక్కనుండి పోయేదని, కానీ తెలంగాణలో ఆగేది కాదని బావులు, బోర్లు ఎండిపోయావని, నీళ్ల కోసం మూడు కిలోమీటర్ల దూరం వెళ్లి బిందె మీద బిందె పెట్టుకొని నీళ్లు తీసుకొని వచ్చేవారని, నీళ్లు లెక, కరెంటు లేక ప్రజలు అరిగోస పడ్డారని అన్నారు. తెలంగాణను ఆనుకొని గోదవారి ప్రవహిస్తున్న, సింగరేణి బొగ్గు గనులు నిక్షేపంగా ఉన్న వాటిని ఏమాత్రం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఏమాత్రం వినియోగించబడలేదని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మంచినీటి కష్టాలకు శాశ్వత పరిష్కారాన్ని చూపేలా 2015లో రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టిందని, అదే విధంగా ప్రధాన రిజర్వాయర్లలోని 19 నీటిని తోడే బావులు, 50 మంచినీటిని శుద్ధిచేసే కేంద్రాలు, 2983 నీటిని తోడే పంపులు, 56 వేల కిలో మీటర్ల ప్రధాన పైపులైన్లు,, ప్రధాన ట్యాంకులను నిర్మించుకోవడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో 100 లీటర్లు, మున్సిపాలిటీలలో 135 లీటర్లు, కార్పొరేషన్ల పరిధిలో 150 లీటర్ల నీటిని ప్రతి ఒక్కరికి అందించుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణ ఆవిర్భావాని పూర్వం 17వేల నీటి ట్యాంకులు, 10వేల కిలోమీటర్ల అంతర్గత పైపులైన్లు మాత్రమే నిర్మిస్తే, మిషన్ భగీరధ పథకం ద్వారా 18,560 నీటి ట్యాంకులు, 67 వేల కిలోమీటర్ల అంతర్గత పైపులైన్లను, 57 లక్షల నల్లా కనెక్షన్లను నిర్మించుకొని, ఇంటింటికి నీరందించుకోవడంతో 2022లో నిత్య నీటి సరఫరాల చేసే మొదటి రాష్ట్రంగా తెలంగాణ అవార్డును గెలుచుకొందన్నారు. కుల, మత, వర్గాలకు తావులేకుండా బావితరాలకు గుర్తుండిపోయెలా అందరం సంతోషంగా జరుపుకునే దశాబ్ది ఉత్సవాల పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ అమరేందర్, ఈఈ రామ్‌కుమార్, డిపిఓ నాగ సిద్దేశ్వర్, జిల్లా అటవీ శాఖ అధికారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, కొత్తపల్లి మున్సిపల్ చైర్పర్సన్ రుద్రరాజు, ఎంపీపీలు టీ.లక్ష్మయ్య, పిల్లి శ్రీలత, జెడిపిటిసి, ఎంపీటీసీ, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ హరితోత్సవం వేడుకల నిర్వహణ

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 19న సోమవారం తెలంగాణ హరితోత్సవం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ హరితోత్సవం వేడుకలలో భాగంగా సోమవారం ఉదయం జిల్లాలోని గ్రామాలలో, పట్టణాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. సిరిపురంలోని సుందిళ్ల బ్యారేజీ వద్ద, మేడారం పంప్‌హౌస్ వద్ద, కన్నాలలోని అటవీ ప్రాంతంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. సుల్తానాబాద్ మినీ స్టేడియం ప్రాంతంలో, పెద్దపల్లి డిగ్రీ కళాశాలలో హరితోత్సవం వేడుకల సందర్భంగా మొక్కలు నాటుతున్నట్లు, ప్రజలంతా పెద్ద ఎత్తున హరితోత్సవ కార్యక్రమంలో పాల్గొని పర్యావరణ సంరక్షణలో భాగంగా మొక్కలు నాటి, నాటిన మొక్కల సంరక్షణకు కృషి చేయాలని కోరారు.

## 40 ఏళ్లలో జరగని అభివృద్ధి... 4 ఏళ్లలో జరిగిందని చెప్పుకోవడం హాస్యాస్పదం

**- జన హృదయ నేత శ్రీధర్‌బాబుపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు**

**- మంథని అభివృద్ధిపై బహిరంగ చర్చకు సవాల్**

**- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ**



**ముత్తారం, ప్రభాతవార్త:** మంథని నియోజక వర్గంలో గత 40 ఏళ్లలో జరగని అభివృద్ధి... కేవలం 4ఏళ్లలో జరిగిందని అధికార పార్టీ ప్రజాప్రనతినిధులు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ అన్నారు. ఆదివారం ముత్తారం మండల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఖమ్మంపల్లి మానేరు బ్రిడ్జీ ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన బహిరంగ సభలో పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపై చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. మంథని నియోజక వర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఆనాడు శ్రీపాద రావు, ఈనాడు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అహర్నిషలు కృషి చేస్తున్నారని అన్నారు. మంథని ఎమ్మెల్యేగా, మంత్రిగా శ్రీధర్‌బాబు ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి పరిచారని, ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించారని అన్నారు. మంథని నియోజక వర్గంలో అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న జనహృదయ నేత ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు విమర్వలు చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. మంథని నియోజక వర్గంలో గత నాలుగేళ్లలో జరిగిన అభివృద్ధి శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా శ్రీధర్‌బాబు చేసిన అభివృద్ధి ఏంటో, పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా, జడ్పి చైర్మన్‌గా చేసిన అభివృద్ధి బహిరంగంగా చర్చించుకుందామని, చర్చకు రావాలని సవాల్ విసిరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇసుక క్వారీల ఏర్పాటుతో రోడ్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని, అనేక ప్రమాదాలు జరుగుతున్న బిఆర్ఎస్ నాయకులు పట్టించుకోవడం లేదని, వారి కమీషన్ల కోసమే ఇసుక రవాణాను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుపై అసత్యపు ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

### ఓడేడు మానేరులో పిండ ప్రదానం చేసిన కాంగ్రెస్ నాయకులు



ముత్తారం మండలం ఓడేడు మానేరుపై గత ఏడు సంవత్సరాలుగా నత్తనడకన కొనసాగుతున్న బ్రిడ్జీ నిర్మాణ పనులపై కాంగ్రెస్ నాయకులు ఆదివారం పిండ ప్రదానం చేసి నిరసన తెలిపారు. బ్రిడ్జీ నిర్మాణం కోసం అప్పటి ప్రజాప్రతినిధులు, మంత్రులు శంకుస్థాపన చేసి ఏడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ బ్రిడ్జీ నిర్మాణం పూర్తి కాక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, కాంగ్రెస్ నాయకులు అల్లం కుమారస్వామి, దాసరి చంద్రమౌళి గౌడ్, బక్కతట్ల కుమార్, శ్రీనివాస్, ఇనుముల ప్రదీప్ కుమార్, తూటి రఫి, సత్యనారాయణ రావు, లక్కం ప్రభాకర్, బగ్గని మొగిలి తదితరులున్నారు.

## ఓటర్ జాబితా ప్రకారం ఇంటింటా సర్వేను పకడ్బందీగా చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** ఓటర్ జాబితా ప్రకారం ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. ఆదివారం కరీంనగర్ పట్టణంలోని పోచమ్మ వాడ 39వ వార్డు, ఎలగందల్ గ్రామంలో ఓటరు జాబితా ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాబితాలోని వివరాల ప్రకారం ఇంటి నెంబరు, కుటుంబ సభ్యుల వివరాలను అడిగితెలుసుకున్నారు. జాబితాలో ఓటరుగా నమోదైన ఓటరు మరోచోటకు బదిలైన, మరణించిన వారి వివరాలను బిఎల్ఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డిఓ ఆనంద్‌కుమార్, తహసిల్దార్ వెంకట్‌రెడ్డి, బూత్ లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ బహిరంగ చర్చకు సిద్ధమా..?

మొదటి పేజి తురువాయి..



**కరీంనగర్ ప్రభాతవార్త:** మహాజనసంపర్క్ అభియాన్‌లో భాగంగా బండి సంజయ్ కుమార్ ఈ రోజు కరీంనగర్‌కు వచ్చారు. పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావుతో కలిసి ఉదయం ఆర్టీసీ కాలనీలో డాక్టర్ లక్ష్మణ్ ఇంటికి వెళ్ళి నరేంద్రమోదీ 9 ఏళ్ల పాలనపై రూపొందించన పుస్తకాని ౢ బహుకరించారు. అక్కడి నుండి కరీంనగర్ రూరల్ మండలంలోని బద్దిపల్లి గ్రామ శివారు ప్రాంతంలో బీజేపీ కార్యకర్తలతో బండి సంజయ్ టిఫిన్ బైఠక్ సమావేశంలో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణకు రూ. 5 లక్షల కోట్ల నిధులిచ్చామని మేం లెక్కలతో సహ వివరించాం. దీనిపై చర్చకు సిద్దమా? నేను సవాల్ చేస్తున్నా.. చర్చకు బీజేపీ వచ్చేందుకు సిద్దం. మీకు దమ్మంటే తెలంగాణ అభివృద్ధి కోసం ఎన్ని నిధులు ఖర్చు చేశారు. ఎంత అప్పు చేశారు. అనే అంశంపై శ్వేత పత్రం విడుదల చేసేందుకు సిద్దమా? ఇదంతా కేసీఆర్ కుట్ర ప్లాన్ ప్రకారం కాంగ్రెస్‌ను లేపాలని చూస్తున్నాడు. మోదీ దోస్త్ అని చెబుతున్నారు. మోదీ అంటేనే గజగజ వణుకుతున్నాడు. ఆయన హైదరాబాద్ వస్తేనే రాకుండా పారిపోయిన వ్యక్తికి దోస్త్ ఎట్లా అవుతాడని ఆయన ప్రశ్నించారు? ఈ సమావేశంలో సీనియర్ నేతలు బాస సత్యనారాయణ, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళ రమేష్ పాల్గొన్నారు.

## వైద్యం వికటించి మహిళ మృతి

**- కుటుంబ సభ్యుల ఆందోళన**

**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ వైద్య వికటించి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం రుద్రంగి గ్రామానికి చెందిన దాసరి అంజమ్మ (63) అనే మహిళకు ఉదయం ఒక ఆవు ఢీకొనడంతో కాలు విరిగింది. దీంతో స్థానిక ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకురాగా ఆపరేషన్ చేశారు. అపరేషన్ చేసిన కొద్ది సమయానికి మహిళ చాతిలో నొప్పి రావడంతో మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యంతోనే మృతి చెందిందంటూ మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం చేయాలని కుటుంబ సభ్యులతో పాటూ గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. మృతురాలికి భర్త గంగరాంతో పాటూ ఒక కొడుకు ఇద్దరు బిడ్డలున్నారు.





# రోడ్డు వెడల్పు పేరుతో దౌర్జన్యంగా ఇండ్ల కూల్చివేత సరికాదు

**- బాదితులకు నష్ట పరిహారం చెల్లించాలి**

**- టిడిపి నియోజక వర్గ ఇంచార్జీ జంగం అంజయ్య**

చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణంలో రోడ్డు వెడల్పు పేరుతో రోడ్డు కిరువైపుల ఇండ్లను దౌర్జన్యంగా కూల్చి వేయాడాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని నష్టపోయిన బాదితులకు తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ జంగం అంజయ్య అన్నారు. ఈమేరకు రహదారి విస్తరణ పేరుతో రోడ్డుకు ఇరువైపుల కూల్చివేసిన ఇండ్లను తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా దౌర్జన్యంగా కూల్చి వేస్తున్నారని బాదితులు మొర పెట్టు కున్నారని అన్నారు. ఎక్కడ లేని విధంగా నోటీసులు ఇవ్వకుండా దౌర్జన్యంగా కూల్చడమేంటని మండిపడ్డారు. కొన్ని ఎండ్లుగా నిర్మించుకుని అన్ని అనుమతులతో ప్రభుత్వానికి పన్నులు కడుతు ఉన్నటువంటి ఇండ్లకు నష్ట పరిహారాన్ని చెల్లించకుండా పోలీస్ సహాయంతో కమీషనర్ దగ్గర ఉండి కుల్చివేయడం ఏమిటని ప్రశ్నించారు. పట్టణ సుందరీకరణకు అభివృద్దికి తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదని అభివృద్ధి పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న వారికి ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా కూల్చివేయడం అప్రజాస్వామికమని అనైతిక చర్యగా అభివర్ణించారు. చొప్పదండిలో జరుగుతున్న పరిస్థితులను చూస్తుంటే మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామా రాజరిక పాలనలో ఉన్నామా అనిపిస్తుందని ఇట్టి కూల్చివేత ఎమ్మెల్యే గాని స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తుందని అన్నారు. వెంటనే నష్టపోయిన బాదితులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిచో బాదితుల పక్షాన ఎలాంటి పోరాటానికైన తెలుగుదేశం పార్టీ సిద్దంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దామేర సత్యం, సిరిసిల్ల ఇంచార్జీ ఆవునూరి దయాకర్‌రావు, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఎస్‌సి సెల్ అద్యక్షులు మోలుమాల సదానందం బాబు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం కేసీఆర్ ప్రకటనలకే పరిమితం....

**- యేటా 100 కోట్లు ఇస్తానని చెప్పి ఏళ్లు పూరయినా రూపాయి ఇవ్వలేదు...**

**- రాజన్న ఆలయానికి నిధులు కేటాయించాలని గుడిమెట్లపై కాంగ్రెస్ నిరసన**





వేములవాడ, ప్రభాతవార్త :

సీఎం కేసీఆర్ ప్రకటనలకే పరిమిత మయ్యారని కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. రాజన్న ఆలయానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలను మోసం చేయడం సీఎం కేసీఆర్‌కు అలవాటేనని, కానీ దేవుడికి కూడా శటగోపం పెట్టాడన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి, ఎంపిలకు బాధ్యత లేదా అని ప్రశ్నించారు. యాదాద్రి ఒక్కటే చేశారు కానీ మరెక్కడా అభివృద్ధి చేయలేదన్నారు. రాజన్న గుళ్లో మీకు పెళ్లయిందని సీఎం అన్నారు కానీ అభివృద్ధి ఏమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాజన్న గుడిని అభివృద్ధి చేస్తామన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట నిలుపుకోలేదని గుడిమెట్లపై ఎనిమిది కొబ్బరికాయలు పెట్టి నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. రాజన్న గుడి సాక్షిగా ముంపు గ్రామాలకు ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. దేవుడికే శటగోపమా అంటూ సీఎం తీరుపై మండిపడ్డారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ 8 ఏళ్ల క్రితం సీఎం వేములవాడను దర్శించుకొని ఏటా 100 కోట్లు ప్రకటించి వెళ్లాడు.. కానీ నేటికి నెరవేర లేదన్నారు. రాజన్న సాక్షగా ముంపు గ్రామాల కుటుంబాలకు 5 లక్షలు నాలుగు వేలు ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. తెలంగాణ రాక ముందు గుడి ఎలా ఉందో ఇప్పుడు అలానే ఉందన్నారు. రంగు రంగుల బ్రోచర్లతో కాలం వెల్లదీస్తున్నారని, ఎమ్మెల్యే నిర్లక్ష్యం వల్లనే రాజన్న ఆలయం అభివృద్ధి చెందలేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ రూరల్, అర్బన్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, వకుళాభరణం శ్రీనివాస్, పిల్లి కనకయ్య, చింతపండు రామస్వామి, షేక్ ఫిరోజ్ పాషా, జడ్పీటీసీ నాగం కుమార్, నాయకులు కూస రవీందర్, కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, చిలుక రమేష్, చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, సంగస్వామి యాదవ్, ముడికె చంద్రశేఖర్, కనికరపు రాకేష్, పాత సత్యలక్ష్మి, తూము మధు, తోట లహరి, కూరగాయల కొమురయ్య, ఎర్రం రాజు, కత్తి కనకయ్య, ప్రభాకర్‌రెడ్డి, పండుగ ప్రదీప్, నాగుల విష్ణు, మ్యాకల గణేష్, దూది శ్రీనివాస్, కూర దేవయ్య, గడ్డం రేణుక, వస్తాది కృష్ణ, కొలకాని రాజు, ఖమ్మం గణేష్ తదితరులు ఉన్నారు.

# దశాబ్ది ఉత్సావాల్లో భాగంగా మంచినీళ్ల పండగ

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని రాగంపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంచినీళ్ల పండగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి లత రాజేశం, బిఆర్ఎస్ నాయకులు వార్డు సభ్యులు గసికంటి సోనియా కుమార్, గోపు రమ జితేందర్ రెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ షఫిక్ రహమాన్ పాష్, బిఆర్ఎస్ గ్రామ అద్యక్షులు గోపు శ్రీనివాస్ రెడ్డి, చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ దిటి మధు, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, ఐకెపి సిసి శ్రీనివాస్, విఓఏ లు విజయ, లత, అస్మా, ఆశ కార్యకర్తలు, స్నేహ, లలిత, ఎఫ్ఎ ఉమాదేవి, మేటిహైమా, బిఆర్ఎస్ నాయకులు కల్లెం రవీందర్ రెడ్డి, లచ్చిరెడ్డి, దీకొండ రమేష్, కుమారస్వామి, గ్రామ పంచాయితి సిబ్బంది లక్ష్మణ్, లచ్చయ్య, రవి, రమేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# గంగాధరలో మంచినీళ్ల పండుగ

గంగాధర ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గంగాధర మండలంలోని గర్షకుర్తి గ్రామ పంచాయితి నందు మంచినీళ్ల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు నీళ్లట్యాంకును రంగవల్లులతో అలంకరించారు. గ్రామ ప్రజలు నీళ్ల ట్యాంకు నుండి గ్రామ సచివాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తూ మిషన్ భగీరథ ప్రాముఖ్యం తెలిసేలా నినాదాలు చేస్తూ గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సభను హాజరు అయి నీటిని ఉత్తమంగా సద్వినియోగ పర్చుకున్న మహిళమనులకు జ్ఞాపికలతో సన్మానించారు. నీటి శుద్ధి విధానం, సరపరా, ఉపయోగాల గురించి వివరించారు. మిషన్ భగీరథ ముందు తర్వాత పరిస్థితులను వివరిస్తూ అందరూ మంచి నీళ్లు త్రాగాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మిషన్ భగీరథ ఎ.ఇ. వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# నిందితులను శిక్షించాలని...

**- లింగంపేట వాసుల రాస్తారోకో ధర్నా**

**- డీఎస్పీ జోక్యంతో ఆందోళన విరమణ...**

చందుర్తి, ప్రభాతవార్త :



తమ కుమారుడిని రెండు నెలల క్రితం హత్య చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదంటూ కేసును పక్కదారి పట్టించారని న్యాయం చేయాలని లింగంపేట గ్రామానికి చెందిన బండారి శ్రీనివాస్–రేణుకతో పాటు గ్రామస్తులు సర్పంచి దప్పుల లక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం వేములవాడ–కోరుట్ల ప్రధాన రహదారిపై రాస్తారోకో ధర్నా చేపట్టారు. లింగంపేట గ్రామానికి చెందిన బండారి శివ(19) అనే యువకుడు ఎన్గల్ గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమిస్తున్నాడని కోపంతో బోయినపల్లి మండలం కోరెం గ్రామంలో రెండు నెలల క్రితం శివను హత్య చేశారని లింగంపేట గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఎన్గల్ గ్రామానికి చెందిన యువతి కుటుంబ సభ్యులు, బంధువులు బోయినపల్లి మండలం కోరెం గ్రామంలో బీరప్ప పట్నాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇదే ఉత్సవాలకు శివ కూడా వెళ్లాడు. బీరప్ప ఉత్సవాలలో ఉన్న శివపై యువతి బంధువులు దాడిచేయడంతోనే తలకు గాయాలైనట్లు శివ కుటుంబ సభ్యులు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ, తమ కుమారుడి మృతికి కారణమైన యువతి కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని శివ తల్లిదండ్రులు రేణుక శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శివ హత్య కేసును వేములవాడ గ్రామీణ సీఐ భన్సీలాల్, బోయినపల్లి ఎస్ఐ మహేందర్ తప్పుదోవ పట్టిస్తున్నారని వీరిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆరోపించారు. మృతుని కుటుంబ సభ్యులకు అండగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దప్పుల అశోక్ నిలిచారు. శివ హత్యతో సంబంధం ఉన్న నిందితులపై చర్యలు తీసుకోవాలని దప్పుల అశోక్ డిమాండ్ చేశారు. చందుర్తి ఎస్ఐ రమేష్, రుద్రంగి ఎస్ఐ ప్రభాకర్, కోనరావుపేట ఎస్ఐ రమాకాంత్‌లు లింగంపేటకు చేరుకున్నారు. డీఎస్పీ నాగేంద్రచారి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# గీత కార్మికులందరూ దరఖాస్తు చేసుకోవాలి

### : జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిి అంజిబాబు

పెన్‌పహాడ్, జూన్ 18, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు వృత్తుదారులకు కార్పొరేషన్ ద్వారా గీత కార్మికులకు ఆర్థిక చేతనందించే పథకం కింద ఒక లక్ష రూపాయలు వర్తింపు చేస్తుందని కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిి అంజిబాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ వృత్తిదారులంటే వివిధ కులాలు చెందిన వారందరూ తమ వృత్తిమీద ఆదారపడి జీవినం సాగించే వాళ్లే ఉన్నారని గీత కార్మికులు వృత్తి చేయలేక పట్టణాల వైపు పరుగు తీస్తూ అడ్డ కూలీలుగా మారుతున్నారని కుటుంబం కోసం ఏదో ఒక పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం మారిన తమ రాతలు మారడం లేదని తెలంగాణ వచ్చిందని కోటి ఆశతో సంబరపడ్డారు. గీత కార్మికులకు బైకులు ఇస్తామని వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారని, అది కూడా నిరాశర్చారని అన్నారు. గీత కార్మికులకు



లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేస్తామని జీఓ నెంబర్ 5ని ఈ నెల 6వ తేదీన విడుదల చేశారని దరఖాస్తు గడువు 20వ తేదీ వరకు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పొడి శెట్టి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు అబ్బగాని కాశయ్య, బోడ సైదులు, బోడ పరుశరాములు, మండల కమిటీ సభ్యులు చనగాని రాంబాబు, చనగాని సైదులు, గుండు ఉప్పలయ్య, గుణగంటి సైదులు, పందిరి సైదులు, యాదగిరి మండలి జానీ పాషా, మామిడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మల్యాలలో ఘనంగా నీటి దినోత్సవం

మల్యాల, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం మల్యాల మండల కేంద్రంలో నీటి దినోత్సవం అన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ నీటి వనరులు వినియోగం పై స్థానికులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ నీటి వలన ప్రజలకు నిరంతరం నీటి సరఫరాతో పాటు స్వచ్ఛతతో కూడిన నీటిని పొందగలుగుతారని ఆయా శాఖల అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో మల్యాల సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, ఉప సర్పంచ్ పోతరాజు శ్రీనివాస్, వార్డు సభ్యులు మిట్టపల్లి దశరథం, అట్టపల్లి అన్నపూర్ణ సాగర్, మున్ను, బొల్లారం నరేష్, పంచాయతీ ఈవో గుండేటి రవీందర్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మండల బిజెపి అధ్యక్షులు

శంకరపట్నం, ప్రభాత వార్త:



మండంలోని కరీంపేట్ గ్రామంలో ఆదివారం ఇటీవల మృతి చెందిన కింసారపు రాజమ్మ, మేడిచెట్టి మధురమ్మ కుటుంబాలను బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ పరామర్శించి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల నాయకులు దాసారపు నరేందర్, బొజ్జ సాయి, ప్రకాష్, కన్నం సాగర్, బిజిలి సారయ్య, అధ్యక్షులు బిక్షపతి, వార్డు సభ్యులు తిరుపతి, శ్రీనివాస్, రాజేశం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## డబల్‌బెడ్ రూమ్ ఇండ్లను పార్టీలకతీతంగా అర్హత కలిగిన వారికి ఇవ్వడం జరిగింది

### బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శీలం సైదులు యాదవ్

మోతె, జూన్ 18, ప్రభాతవార్త:



డబల్‌బెడ్ రూమ్ ఇండ్లను పార్టీలకతీతంగా అర్హత కలిగిన వారికి ఇవ్వడం జరిగిందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని అప్పన్నగూడెం విభాలపురం మోతె గ్రామాల్లో 150 డబల్‌బెడ్ రూమ్ ఇండ్లను పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గృహ నిర్మాణం శాఖ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కోదాడ నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి 200 నుండి 300 ఇండ్లను మంజూరు చేసి ఇవ్వడం జరిగింది. ఇండ్లు కట్టకుండానే రెండు మూడు ఎత్తుకోవడం జరిగిందని, అలాంటి వాళ్లు మా పార్టీని విమర్శిస్తే సహించేది లేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్‌కు రాబోయే రోజుల్లో తగిన బుద్ది చెబుతారని, అమాయక ప్రజలను అడ్డం పెట్టుకుని వారి రాజకీయ పబ్బం కడుక్కోవడం కోసం చేస్తున్న విమర్శలు ప్రజలు మిమ్ములను ఏనాడో వదిలేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు వెంకటేశ్వరరావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కాంపాటి వెంకన్న, జానీ పాషా, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ విద్యావతి వెంకటరెడ్డి, శిరంజన్‌రెడ్డి, రామకోటి, నరేష్, ముత్తయ్య, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు సేవ చేయడం లక్ష్యం: బీర్ల

ఆలేరు, జూన్ 18, ప్రభాతవార్త:



పాడి రైతులకు సేవ చేయడమే లక్ష్యమని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం రోజున ఆలేరు మండల కేంద్రం మదనపల్లి గ్రామంలో పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘం పాల సెంటర్ ఉట్కూరి అంజాలు అధ్యక్షతన బీర్ల ఐలయ్య సహకారంతో ఆదివారం రోజున పాల ఖాతాదారులకు పాల క్యాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ పదవి ఉన్న లేకున్నా ప్రజలకు సేవ చేయడమే లక్ష్యమని మా సైదాపురం గ్రామంలో 41 సంవత్సరాలుగా పాల సంఘం చైర్మన్‌గా కొన సాగుతూ అభివృద్ధి చేస్తున్నామని సూచించారు. పాల సెంటర్ చైర్మన్ పదవి కాలం ముగుస్తున్న నేపథ్యంలో పాల రైతులకు క్యాన్లు ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోటగిరి పాండరి, మండల పార్టీ అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, రాజు, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు ఉట్కూరి సురేష్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య అన్నదానం

ఆలేరు, జూన్ 18, ప్రభాతవార్త:



అమావాస్య అన్నదాన కార్యక్రమం ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా పిలుపుమేరకు స్థానిక పట్టణ కేంద్రంలో దుర్గాదేవి ఆలయంలో ఆదివారం రోజున ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేష్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు సారాబ్ సంంతోష్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమంలో చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి పరపతి సంఘం అధ్యక్షులు ఐడియా శ్రీనివాస్, ఆలేరు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అయిత వెంకటేష్, గంగిశెట్టి వీరేశం, కోకిల రవి, కస్తూరి వెంకటేష్, పవర్ శ్రీను, జిల్లాల శ్రీను, నీల రామన్న, బెల్లె శ్రీదర్, బెల్లె సంతోష్, గార్లపాటి శ్రీనివాస్, చోలేటి నాగయ్య, కోకల సందీప్, సముద్రాల శివ, వంగపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పాలనలో సబ్బండ వర్గాలకు న్యాయం: ఎమ్మెల్యే చిరుమర్తి

నకిరేకల్, జూన్ 18 ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పాలనలో సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్‌లోని 18వ వార్డు వడ్డెర కాలనికి చెందిన 50 కుటుంబాలు ఆదివారం ఆయన సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెర కులస్థులకు కమ్యూనిటీ హాల్, స్మశాన వాటిక ప్రహారిగోడ, స్నానపు గదులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి పెద్ద ఎత్తున బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో గోగుల సుదర్శన్, గోగుల ఎల్లమ్మ, రూపని సైదమ్మ, ఆలకుంట్ల వెంకన్న, దనమ్మ, సంతోష, చంద్రయ్య, ఇద్దయ్య, నర్సింహ్మా, రమేష్, లక్ష్మీలతో పాటు మరికొందరు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పెండెం సదానందం, కొండ శ్రీను, రాచకొండ సునిల్, మాద నగేష్ తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కక్ష పూరిత దోరణితోనే ఐటి దాడులు : ఎమ్మెల్యే పైళ్ల

### ఎమ్మెల్యే పైళ్లకు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు

బీబీనగర్, జూన్ 18 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ కక్ష సాధింపు దోరణితోనే బిఆర్ఎస్ ఎమ్మెల్యే లపై ఐటి దాడులు నిర్వ హించిందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం





నియోజకవర్గ ప్రజలను కలువ దానికి భువనగిరికి వెళ్తున్న ఎమ్మెల్యే పైళ్లకు బీబీనగర్ ఎయిమ్స్ వద్ద ప్రజలు, కార్యకర్తలు, పార్టీ నాయకులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం బీబీనగర్ ఎయిమ్స్ నుంచి మోటార్ సైకిల్ ర్యాలీ చేస్తూ భువనగిరికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ఐటి దాడులు నిర్వహించడం దారుణమన్నారు. కక్ష పూరిత దోరణితో ప్రవర్తిస్తే రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. ఎవ్వరు ఎన్ని కుట్రలు చేసినా నాపై ఆదారాభిమానాలు చూపిస్తున్న కార్యకర్తల ప్రేమ మరువలేనిదన్నారు. ఇక ముందు మరింత సేవ చేయడం కోసం నిరంతరం పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, సింగల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# జగిత్యాల వార్త

## సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో పితృదినోత్సవం



జగిత్యాల,ప్రభాతవార్త : తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో పితృదినోత్సవం నిర్వహించారు. ఆదివారం హౌజింగ్ బోర్డు కాలనీలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు వారి తండ్రులను పట్టు వస్త్రాలు, పూల మాలలు, కానుకలతో సన్మానించి ఆశీస్సులు పొందారు. ఆదర్శ తండ్రులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్,మంచాల రాంగోపాల్,రిటైర్డ్ తహశీల్దార్ పిసి హన్మంత్‌రెడ్డి,ఎండి యాకూబ్‌లను తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.ఇదే రోజు జన్మదిన,పెళ్లిరోజు జరుపుకున్న సీనియర్ సిటిజన్స్‌ను సైతం అసోసియేషన్ తరపున సన్మానం చేశారు.ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ తమ బిడ్డలను కనిపెంచి వారి ఉన్నత భవిష్యత్ కోసం ఎన్నెన్నో త్యాగాలు చేసిన పలువురు తండ్రులు నేడు నిరాదరణకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ దుస్థితి తమకు సైతం ఏర్పడుతుందనే వాస్తవాన్ని గ్రహించి ఆ బిడ్డలు తండ్రుల్ని ఆదరించాలన్నారు.ప్రతి ఏటా జూన్ మూడవ ఆదివారంను యునైటెడ్ కింగ్ డం యునైటెడ్ స్టేట్స్ వంటి విదేశాల్లో మన భారతదేశంలో పితృదినోత్సవం (ఫాదర్స్‌డే)గా జరుపుతున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు,పిసి హన్మంత్‌రెడ్డి,ఎండి యాకూబ్,కోశాధికారి వెలుముల ప్రకాష్‌రావు,మహిళా కార్యదర్శి బి.కరుణ, నాయకులు శంకర్‌రావు,సయ్యద్ యూసుఫ్, సామ సత్యంరావు,ఎండి ఎక్బాల్, మానాల కిషన్,పి.సతీష్‌రాజు,కొండాపూర్ యాకూబ్, పి.అశోక్‌రావు, వెంకట్‌రెడ్డి, రాజ్‌గోపా ల్‌చారి, నారాయణ, సత్యనారాయణ,పబ్బా శివా నందం, రాజ్‌మోహన్, జిల్లా,డివిజన్, మండలాల సీనియర్ సిటిజన్స్, పెన్షనర్స్, బిసి,జెఎసి,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జాబితాపూర్‌లో ఘనంగా నల్ల పోచమ్మ తల్లి భోనాలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో ఆదివారం కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు నైవేద్యం సమర్పించారు.ఈ కార్యక్రమంలో జాబితాపూర్ కుమ్మర శాలివాహన సంఘం సభ్యులు మొగిలిపాల చిలుకన్న,రంజిత్,మల్లయ్య,రమేష్,వెంకటేష్,లచ్చన్నలతో పాటు పిల్లలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐఐటీ-జెఈఈ అడ్వాన్స్-2023లో జాతీయస్థానంలో సత్తా చాటిన జగిత్యాల ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఆది వారం రోజు విడుదల అయిన ఐఐటీ జెఈఈ అడ్వాన్స్-2023లో జగిత్యాల ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు విశ్వనాథ్ వేణు గోపాల్ 2363 ర్యాంక్, ఇనుగుర్తి అన్విత్ సాయి 7700 ర్యాంక్‌లతో జాతీయస్థానంలో ఉత్తమ ప్రతిభను కనబరిచారు.ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి విద్యార్థులను,వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు పాల్గొన్నారు.చేస్తున్నారు.

## ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని జీఎంఎస్ మైదానంలో నిర్వహిస్తున్న లెజెండ్ క్రికెట్ సర్కిల్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది. ఈ టోర్నీలో 8 జట్లు పాల్గొనగా టోర్నీ విజేతగా వైస్టార్ జట్టు, రన్నర్‌గా కేసీఎల్ లెజెండ్ జట్టులు నిలిచాయి. టోర్నీ విజేతలకు కప్‌తో పాటూ మెమొంటోలు, నగదును మహమ్మద్ రిజ్వాన్ అందజేశారు. ఈ పోటీల్లో మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా మహమ్మద్ హర్షద్ నిలిచాడు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మహమ్మద్ రజియొద్దీన్, రఫీయొద్దీన్, నశీరొద్దీన్, మజిద్, షాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సంఘాల యూనిట్ల పరిశీలన

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం ఒడ్డెరకాలనీ గ్రామంలో ఆదివారం మహిళ సంఘాలకు ఇచ్చిన బ్యాంక్ లింకేజి రుణంతో ఏర్పాటు చేసుకున్న వివిధ యూనిట్లను కిరాణం దుకాణాలు,ఆర్గానిక్ ఉత్పత్తుల అమ్మకం,వాటర్ ప్లాంట్,చికెన్ సెంటర్,తదితర యూనిట్లను సందర్శించి వారి ఆదాయ వ్యయాలను,మార్కెటింగ్ సదుపాయం,అమ్మకాల వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది.మహిళ సంఘాల వారు తీసుకున్న రుణాలతో ఇలా యూనిట్లు పెట్టుకొని అభివృద్ధి చెందాలని అప్పుడే గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకున్నట్లు అవుతుందని,ఒడ్డెర కాలనీలో పేద మహిళలు ఇలా యూనిట్లు పెట్టుకొని పలువురికి ఆదర్శంగా నిలవడం సంతోషంగా ఉందని తెలిపడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో మండల ఎపియం వోదెల గంగాధర్,సర్పంచ్ కుంచెపు రాజమణి,గంగాధర్,సిసి పి.గంగారాం,విఒ అధ్యక్షురాలు బోదాసు రాధ,సభ్యురాలు అల్లకొండ అంజమ్మ,విఒఎ పల్లెపు మమత వివిధ యూనిట్ల సభ్యురాళ్ల ఉన్నారు.

## గ్రామీణ దేవాలయాలకు దూపదీప నైవేద్యం పథకం

### సంతోషం వ్యక్తం చేసిన అర్చకులు


గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవతో గ్రామీణ ప్రాంతాల్లో 24 దేవాలయాలకు దీపదూప నైవేద్యం పథకాన్ని వర్తింపజేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే దూపదీప నైవేద్యం పథకం కింద ఆదాయం లేని ఆలయాలకు ప్రతినెలకు రూ.2000/- ధూపదీప నైవేద్యాలకు,రూ.4000/- అర్చకులకు మొత్తంగా రూ.6000/- ప్రభుత్వం అందిస్తుండగా త్వరలోనే రూ.10,000/-లకు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించారు. కాగా గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం గ్రామంలోని శ్రీగుండు ఆంజనేయస్వామి దేవాలయం,లక్ష్మీపూర్ గ్రామంలోని శ్రీ గట్టు ఆంజనేయస్వామి,రంగధాముని పల్లిలో శ్రీరంగనాథ స్వామి దేవాలయాలకు రావడం జరిగింది.ఈ సందర్భంగా రాఘవపట్నం గ్రామంలోని శ్రీ గుండు ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు రంగయ్య పంతులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా నుండి దేవుని సేవ చేస్తున్నందుకు దూపదీప నైవేద్యం పథకాన్ని వర్తింపజేస్తూ,ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసేందుకు తోడ్పడిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు,ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దేవుని ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటున్నామన్నారు.పలు ఆలయ అర్చకులు సంతోషం వ్యక్తం చేశారు.

## లొత్తునూర్, బొంకూర్ గ్రామాలలో కాంగ్రెస్ కమిటీల నియామకం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లొత్తునూర్,బొంకూర్ గ్రామాలలో కాంగ్రెస్ కమిటీ నియామకాలు ఆదివారం గొల్లపల్లి సర్పంచ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.

**బొంకూర్ గ్రామంలో....**

గ్రామ శాఖ అధ్యక్షులుగా క్యాస సాగర్, ఉపాధ్యక్షులుగా సంభరి బాపు,ప్రధాన కార్యదర్శి గంగి చుక్కయ్య,యూత్ అధ్యక్షులుగా బెల్లం మహేష్,ఉపాధ్యక్షులుగా రఘు,ప్రధాన కార్యదర్శి మాదాసు రాహుల్,కిసాన్ సెల్ అధ్యక్షులు సాయిని సాగర్‌రావు,ఉపాధ్యక్షులు సిరికొండ వెంకన్న,ప్రధాన కార్యదర్శి రాజన్న,బిసి సెల్ అధ్యక్షుడుగా నారాయణ,ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మద్రి తిరుపతి,ఎస్సీ సెల్ అధ్యక్షులు ములుకల సతీష్,ఉపాధ్యక్షులుగా సూరు మల్ల రాజు,ప్రధాన కార్యదర్శి నక్క అజయ్, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా షరీఫోద్దిన్, ఉపాధ్యక్షులుగా ఫిరోద్దిన్,ప్రధాన కార్యదర్శి సలాంద్దీన్,కార్యవర్గ సభ్యులు లచ్చన్న రాహుల్ వెంకటేష్,దేవుంధర్ అంజి స్వామిలను ఎన్నుకోవడం జరిగింది.

**లొత్తునూర్ గ్రామంలో....**

గ్రామ శాఖ అధ్యక్షులుగా ఆకుల సుమన్‌గౌడ్, ఉపాధ్యక్షులు లక్కం లక్ష్మి నారాయణ,ప్రధాన కార్యదర్శి బొంగోని ప్రవీణ్‌కుమా ర్‌గౌడ్,కార్యదర్శి కుంటాల తిరుపతి, లొత్తూనూర్ గ్రామ కాంగ్రెస్ యూత్ కమిటీ అధ్యక్షులు బొమ్మకాని ప్రశాంత్, ఉపాధ్యక్షులు లక్కం మని,ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి వంశీ,కార్యదర్శి బొంగొని జీవన్,కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పు శ్రీనివాస్,ఉపాధ్యక్షులు గుంటుకుల చందు,బిసి సెల్ అధ్యక్షులు బైరావేని లక్ష్మణ్,ఉపాధ్యక్షులు ధానవపల్లి రవి,ఎస్సీ సెల్ అధ్యక్షులు లక్కం జలపతి,ఉపాధ్యక్షులు మద్దెల ప్రభాకర్,కార్యవర్గ సభ్యులు కూనరపు భీమయ్య, కట్ట నర్సింహాచారి పొన్నం అజయ్,గుంటుకూల చంద్రయ్య, రాచకొండ రాజయ్య,కాళ్ల లక్ష్మిరాజ ంలను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో భీమ్ రాజుపల్లి సర్పంచ్ రేవెల్ల సత్య నారాయణ గౌడ్, బొంకూర్ ఉపసర్పంచ్ శ్రీధర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ్‌గౌడ్, ముల్కాల శ్రీనివాస్,చిర్ర దిలీప్,బెల్లం శంకరయ్య,కంది కృష్ణ, మద్రి సతీష్, గంగరాజం, పోషయ్య, మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# ప్రజాసంఘాలచే బెక్కం జనార్ధన్‌కు ఘన సన్మానం

<u>జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :</u>

జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీగా బాధ్యతలను చేపట్టిన బెక్కం జనార్ధన్‌ను జిల్లాలోని పలు సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఆదివారం స్థానిక శివ సాయి కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనార్ధన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల జెఎసి రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ మాట్లాడుతూ బెక్కం జనార్ధన్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలన్నారు. యువతకు ప్రాదాన్యతను ఇస్తున్న జనసేన పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా జనార్ధన్ పనితీరు ఉండాలన్నారు. జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా



శివారెడ్డి మాట్లాడుతూ జనసేనపార్టీని జగిత్యాలలో సమర్ధవంతంగా నడిపే సత్తా ఒక జనార్ధన్‌కు ఉందని భావించి పవన్ కళ్యాణ్ బాధ్యతలు అప్పగించారన్నారు. పవన్ కళ్యాణ్ నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముందు తహశీల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జగిత్యాల మండల అద్యక్షులు బొల్లి రామ్ లక్ష్మణ్, కోరుట్ల నియోజకవర్గ సీనియర్ నాయకుడు గంగం అజయ్‌కుమార్, పార్టీ నాయకులు కిరణ్‌సింగ్, చింత సుదీర్, గొడుగు శ్రీనివాస్, శనిగారపు రాకేష్, గౌతమ్, శివకుమార్, హరీష్, కాసవేణి మల్లీ కార్జున్, బాబు, బొద్దుల శివ కుమార్, వీర మహిళలు మొగ్లోజి విజయ, పద్మ, స్వప్న, ధన, శ్రావణి, గీత తది తరులు ఉన్నారు.

## నేడు ప్రజావాణి రద్దు

### జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

<u>జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :</u>



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవం కార్యక్రమం ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలు, అధికారులు ఇట్టి విషయాన్ని గమనించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## జెఈఈ అడ్వాన్సుడ్‌లో జగిత్యాల జిల్లా విద్యార్థికి ఆలిండియా 990వ ర్యాంకు

<u>జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :</u>



ఆదివారం విడుదల చేసిన ఐఐటీ ఉమ్మడి ప్రవేశ పరీక్ష జెఈఈ అడ్వాన్సుడ్ ఫలితాలలో జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం లచ్చక్కపేట్‌కు చెందిన విద్యార్థి బేతి రిశ్వంత్‌రెడ్డికి ఆలిండియా జనరల్ క్యాటగిరీలో 990వ ర్యాంకు సాధించారు. విద్యార్థి తండ్రి బేతి కృష్ణారెడ్డి పంచాయతీ రాజ్ శాఖలో సూపరింటెండెంట్‌గా హైదరాబాద్‌లో ఉద్యోగ బాధ్యతలు నిర్వ హిస్తున్నారు. రిశ్వంత్ రెడ్డి కెమిస్ట్రీలో 87, ఫిజిక్స్‌లో 74, మ్యాథ్స్‌లో 58, మొత్తం 219 మార్కులు సాధించాడు. హైదరాబాద్ నల్లకుంటలోని నారాయణ జూనియర్ కాలేజిలో ఇంటర్ చదివాడు.

## చిరు చినుకు కోసం చిన్నబోతున్న రైతన్నలు

<u>బోథ్,ప్రభాతవార్త:</u>



**మొదటి పేజీ తరువాయి :** వ్యవసాయ భూములు సారవంతం చేసుకొని మబ్బుల కోసం ఎదురు చూస్తు న్న రైతులు గత ఏడాది జూన్ మాసం మొదటి వారంలోనే వర్షాలు నమోద య్యాయి. రైతులు సమయానికి విత్తనాలు నాటి ఎవరి పనుల్లో వారు నిమగ్నమై ఉన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం రైతన్నలు మే నెలలోనే వ్యవసాయ భూములు సారవంతం చేసుకొని ముందుగానే ఎరువులు సమకూర్చుకొని విత్తనాలు పెట్టడానికి రెడీగా ఉన్నారు. కాగా జూన్ మాసంలో వర్షాలు మొదలవలసి ఉండగా ఇప్పటి వరకు ఒక్క చినుకు కూడా నేల రాలకపోవడంతో మబ్బుల కోసం మేఘాల వైపు దీనంగా చూస్తున్న రైతులు జూన్ మొదటి వారంలో వర్షాలు కురిసినట్లయితే పెట్టిన విత్తనాలు ఇప్పటి వరకు విత్తుకొని మొలకెత్తి ఉండాల్సిన తరుణమిది కానీ ఇప్పటి వరకు రుతుపవనాల జాడలేక వర్షాల కోసం గ్రామాల నుంచి పట్టణాల వరకు చిన్నారుల నుంచి మొదలుకొని పండుమూసలి వరకు కప్పతల్లి ఆటలు ఆడుకుంటూ వారు నమ్మిన దేవుళ్లకు పూజలు చేస్తూ చినుకు కోసం ఇప్పుడా అప్పుడా అని ఎదురు చూస్తున్నన రైతన్నలు కాగా జూన్ మొత్తం వర్షాలు కురవనట్లయితే జులైలో వేసే పంటలకు ఆపరేజ్ రాక నష్టాల్లో కూరుకుపోతామని రైతులను ఆలోచనలు ముంచేస్తుంది కాగా బోరుబావుల్లో అధికంగా నీటి శాతం ఉన్న రైతులు వర్షాలు కురుస్తాయని నమ్మకంతో కొన్ని గ్రామాల్లో ఇప్పటికే వ్యవసాయ భూముల్లో విత్తనాలు పెట్టి నీటి మోటార్ నుంచి వారి భూములను తడుపుతా ఉన్నారు కానీ భూమి నుంచి వెలువడే వేడి పై నుంచి దంచి కొట్టే ఎండల ప్రభావానికి విత్తనాలు విత్తుకొక లబోదిబోమంటున్న రైతులు ఏది ఏమైనా రెండు మూడు అధిక వర్షాలు పడే వరకు విత్తనాలు పెట్టకుండా వేచి చూడాలని విత్తనాలు పెట్టి రైతులు నష్టపోకూడదని వ్యవసాయాధికారులు తెలుపుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

<u>జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :</u>



కట్ట శివశంకర్ హస్నాబాద్ పెట్రోల్ పంపు దగ్గర పనినిమిత్తం కోరుట్ల పోయి తిరుగు ప్రయాణంలో హస్నాబాద్ పెట్రోల్ పంపులో పెట్రోల్ పోయించుకొని రోడ్డు దాటుతున్న క్రమంలో ఎదురుగా జగిత్యాల నుండి భీమారం గ్రామం మండలం వెళుతున్న ఆర్ఎంపి కారు శివశంకర్ కారుకు రెండు ఢీకొన్నవి. కారులో ప్రయాణిస్తున్న శివశంకర్ అక్కడిక్కడే మృతి చెందినాడు. మృతునికి భార్య లత కొడుకు విశాల్ ఉన్నాడు. మృతునిది మంచినీళ్ల బావి దగ్గర నివాసం ఉంటాడు. కారులో మృతుని స్నేహితునికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## దశాబ్ది ఉత్సవాల్లో పాత్రికేయుల స్థానం ఎక్కడ?

<u>ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త</u>

**మొదటి పేజీ తరువాయి :** ఆనాటి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో ఉద్యమానికి ఊపిరులూదిన కలం కార్మికులను పట్టించుకొని ప్రజాప్రతినిధులు అధికారులు తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమించి తమ కలంతో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి, ఉవ్వెత్తున ఉద్యమాన్ని జనబాహుల్యంలోకి తీసుకెళ్లి, గల్లీ నుండి ఢిల్లీ వరకు ప్రత్యేక్షంగా, పరోక్షంగా రాష్ట్ర సాధనలో పాలుపంచుకొని పోరాటలు చేసి అమరులైన పాత్రికేయులు కూడా ఉన్నారు. ఇలాంటి కలం యోదులను, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న పాత్రికేయులను విస్మరించడం తగునా? మీ యొక్క ప్రతి కదలికను అక్షర రూపంగా మలిచి, మీరు చేసే ప్రతి పనిని ప్రజాబాహుల్యంలోకి తీసుకెళ్లేది కలం యోధులేనని గుర్తుంచుకొండి...

**-ప్రభుత్వాలకు మా అవసరం లేనట్లేనా?**

రాజ్యాంగంలో నాగులో స్తంభంగా పిలవబడే పాత్రికేయులను మరిచిపోతారా. ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు అధికారులు జర్నలిస్టులకు కనీస మర్యాద కూడా ఇవ్వకపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం. అన్ని వర్గాలకు అన్ని కులాలకు వరాలను కురిపిస్తున్న ప్రభుత్వం, పాత్రికేయ వర్గానికి మొండి చేయి చూపడం ఎంతవరకు సమాంజసం. అర్హులైన పాత్రికేయులందరికి ఇళ్ల స్థలాలు ఇండ్లు ఇస్తామని వేదికలపైన ఉపన్యాసాలు ఇవ్వడమేకాని ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. ఇప్పటికైనా ఆ కల సాకారమయ్యేలా చూడాలని, అర్హులైన పాత్రికేయులందరు ఆశిస్తున్నాము. ఇది ఒక సగటు పాత్రికేయుని మనోభావం.

## పేదలకు వరం సీఎం సహాయనిధి

### ... జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు

<u>కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :</u>

సీఎం సహాయనిధి పథకం నిరుపేద కుటుంబాలకు వరంలా మారిందని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరుకు కృష్ణారావు అన్నారు. ఆదివారం కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన లబ్దిదారునికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నివాసంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతగూడ గ్రామానికి చెందిన గుర్లే సోని అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సహకారంతో మంజూరైన 36 వేల రూపాయల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతగూడ గ్రామ సర్పంచ్ ఆత్రం సంజీవ్, మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## పర్లపెల్లి సర్పంచ్‌ను ఘనంగా సన్మానించిన మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

<u>తిమ్మాపూర్,ప్రభాత వార్త:</u>

తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామ పంచాయితీకి ఐఎస్ఒ 9001 సర్టిఫికెట్ వచ్చిన సందర్బంగా సర్పంచ్ మాదాడి భారతీ దేవి మహాత్మానగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.. ఈ సందర్బంగా సర్పంచ్ భారతీ దేవిని అభినందించి ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ఎల్పి కార్యాదర్శి ఉప సర్పంచ్, యంపీటీసీ. ముప్పిడి సంపత్ రెడ్డి, మార్కెట్ కమీటీ మాజీ డైరెక్టర్ రావ రాజు, పాలక వర్గ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన ఉపసర్పంచ్

<u>తిమ్మాపూర్,ప్రభాత వార్త:</u>

మండల పరిధిలోని మన్నెంపల్లి గ్రామానికి చెందిన జేజెల కిష్టయ్య ఇటివల బావిలో పడి మృతిచెందగా ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యాక్రమంలో అక్కనపల్లి కొమురయ్య, బౌత్ రవిందర్, కామెర సంపత్, దరిపల్లి వేణు కుమార్, సుదగోని సదయ్య, నాంపల్లి ప్రవీణ్, బీనపల్లి అజయ్ తదితరులు పాల్గోన్నారు.

## తెలంగాణ ప్రజల గొంతు తడిపిన మిషన్ భగీరథ పథకం

### ఘనంగా చిగురుమామిడిలో దశాబ్ది ఉత్సవాల పండగ

### జడ్పీటీసీ గీకురు రవీందర్

<u>చిగురుమామిడి, ప్రభాతవార్త</u>




చిగురుమామిడి మండల కేంద్రంలో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రోజున మంచినీళ్ళ పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీటీసీ గీకురు రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల గొంతు తడిపిన గొప్ప పథకం మిషన్ భగీరథ అని, ప్రతి ఇంటికి నల్లాల ద్వారా సురక్షితమైన త్రాగునీటిని అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అని గతంలో ఉమ్మడి రాష్ట్రంలో భూగర్భ జలాలలో కలుషితమైన నీరు, అధిక మోతాదులో ఫ్లోరైడ్ ఉండటం వలన ఫ్లోరోసిస్ వ్యాధి, కలారా, టైఫాయిడ్, మూత్రపిండాల వ్యాధుల బారిన పడేవారని ప్రస్తుతం ఆనాటి పరిస్థితి లేదని, గోదావరి, కృష్ణా నదుల నుండి ఉపరితల జలాలతో అంతర్గ పైప్‌లైన్ల ద్వారా ప్రతి పల్లెకు ప్రతి ఇంటికి శుద్ధి చేయబడిన నీళ్ళను అందిస్తున్నది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని జడ్పీటీసీ గీకురు రవీందర్ అన్నారు. అనంతరం దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, గ్రామ ప్రత్యేక అధికారి రాకేష్‌రెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ వినయ్ సాయి, పంచాయితీ కార్యదర్శి రమణ, సెర్ప్ మహిళలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మల్కపేట జలాశయం రెండో పంపు ట్రయల్ రన్ విజయవంతం

- గంట పాటు నిరంతరాయంగా సాగిన ట్రయల్
-పర్యవేక్షించిన ఈఈ శ్రీనివాస్‌రెడ్డి
-హర్షం వ్యక్తం చేసిన మంత్రి కేటీఆర్,ఎమ్మెల్యే రమేష్‌బాబు

కోనరావుపేట,ప్రభాతవార్త





కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజీ-9లో భాగంగా నిర్మించిన కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలోని ప్రాజెక్ట్‌లో రెండో ట్రయల్ రన్ విజయవంతమైంది. ఆది వారం తెల్లవారుజామున 12.40 గంటల నుంచి 01.40 గంటల వరకు నిరంతరాయంగా ట్రయల్ సాగింది. ఈ పనులను ప్యాకేజీ-9 ఈఈ గంగం శ్రీనివాస్‌రెడ్డి దగ్గర ఉండి పర్యవేక్షించారు. దీంతో రెండో ట్రయల్ రన్ కూడా విజయవంతం కావడంతో ఇంజనీరింగ్ అధికారులతో పాటు స్థానికుల్లో హర్షాతిరేకాలు వెలువడుతున్నాయి. మే 23న మొదటి పంపు ట్రయల్ రన్‌ను వియజవంతమైనా సంబురం నుంచి కోలుకుముందే రెండో పంపు ట్రయల్ విజయవంతం కావడంతో మంత్రి కేటీఆర్,ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబులు హర్షం వ్యక్తం చేశారు. 13 ఏళ్ల క్రితం ప్రారంభైనా మల్కపేట ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసుకోని మరో 20 రోజుల్లో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రాజెక్ట్‌ను ప్రాజెక్ట్‌ను ప్రారంభించేందుకు అధికారులతో పాటు కాంట్రాక్టర్ పనులను సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రాజెక్ పూర్తి చేసుకోని అందుబాటులోకి వస్తే సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల రైతులకు మేలు జరుగుతుంది. బీడు భూములన్నీ సాగులోకి వచ్చి, మరో కోనసీమగా మారే అవకాశం ఉంది. ట్రయల్ రన్ పనులు ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా మంచినీళ్ళ పండుగ సంబరాలు

తంగళపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం తంగళపల్లి మండల వ్యాప్తంగా స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన నీళ్ళ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్లను ప్రతీఒక్కరూ తాగాలని గ్రామాల వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు తంగళపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ పడగల మానస, గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్యలు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ నల్లాల ద్వారా అందిస్తున్నటువంటి తాగునీటి పథకం విజయవంతమైందన్నారు. మిషన్ భగీరథ ద్వారా రాష్ట్రంలో ప్రజలకు మంచినీటి కొరతను శాశ్వతంగా తీర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, మిషన్ భగీరథ అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేటలో పోలీసుల వాహనాల తనిఖీలు

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో ఆదివారం సాయంత్రం ఎస్ఐ జిల్లెల్ల రమేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. కారులో ప్రయాణించే వారు సీటు బెల్టు తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, నెంబర్ ప్లేట్ ట్యాంపరింగ్ చేయరాదని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆవు దాడిలో మహిళ మృతి

చందుర్తి, ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంలో ఆవు దాడి చేసిన ఘటనలో తీవ్ర గాయాలైన మహిళ ఆదివారం మృతిచెందింది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో మెదడు సంబంధిత వ్యాధి సోకిన ఆవు(పిచ్చిపట్టి) శుక్రవారం సాయంత్రం దాసరి అంజవ్వ, బైరెడ్డి శ్రీనివాస్‌తో పాటు ఆరుగురిపై దాడ ఇచేయగా తీవ్ర గాయాలైన దాసరి అంజవ్వ(62) ను కరీంనగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మృతురాలు అంజవ్వ భర్త గంగారాం, కొడుకు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామలంఒ తిరుగుతున్న పిచ్చి కుక్కలు, ఆవులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## చిన్నారి గుండె ఆపరేషన్‌కు ఆర్థికసాయం

చందుర్తి, ప్రభాతవార్త :

వేములవాడ గ్రామీణ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన సూర మహేష్ జ్యోతి దంపతులకు జన్మించిన రియాన్ మూడు నెలల బాబుకి హార్ట్‌లో హోల్ ఉండడం వలన ఆపరేషన్ నిమిత్తం చాలా ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పగా వారిది నిరుపేద కుటుంబం కావడం వలన ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన యువకులు, సౌదీ మిత్రులు కలిసి 12 వేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. మ్యాకల మహిపాల్ 3 వేలు, రేగుల కిషోర్ 1500లు, కటకం రవి 1500లు, మ్యాకల నాగరాజు 1000, ఎండీ మజీద్(ముజ్జు) 1000, బద్దగిరి అశోక్ 1000, శ్రీకాంత్ చిట్టుపలిల 1000, తాళ్లపల్లి మహిపాల్ 500, న్యాత ప్రవీణ్ 500, అంబాల శ్రీకాంత్ 1000 ఆపరేషన్ కోసం అందించారు. ఆపరేషన్ కోసం ఆర్థికసాయం అందించిన యువకులను అభినందించారు.

## రాజన్నను దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సునీతారావు మొగిలి ఆదివారం దర్శించుకున్నారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకున్న అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించి స్వామివారి ప్రసాదం అందజేశారు. వారివెంట రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పాత సత్యలక్ష్మి, గడ్డం రేణుక, పందిళ్ళ దేవేంద్ర, తోట లహరి తదితరులు ఉన్నారు.




## ఘనంగా నీళ్ల పండుగ సంబరాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:





తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని గంభీరావుపేట మండల కేంద్రంలో నీళ్ల పండుగ సంబరాలు ఆదివారం ఘనంగా జరిగాయి. మిషన్ భగీరథ నీళ్ల పండుగలో భాగంగా భగీరథ వాటర్ ట్యాంక్ వద్ద ముగ్గులు వేసి ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, ఉప సర్పంచ్ నాగరాజుగౌడ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఇ హరిప్రియలతో పాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, ఐకెపి మహిళలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. నీళ్ల పండుగను పురస్కరిచుకుని వాటర్‌సప్లయి పిట్టర్ నవాబును ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలోని ఆయా గ్రామ పంచాయతీలలో నీళ్ల పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో వాటర్ సప్లయి ఫిట్టర్లను సన్మానించారు. వివిధ గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామగిరిలో ఘనంగా నిర్వహించిన తెలంగాణ మంచినీళ్ళ పండగ

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని నాగేపల్లి,లొంకకేసారం,పన్నూరు, రత్నాపూర్, కల్వచర్ల,రామయ్యపల్లె పలు గ్రామాల్లో సర్పంచులు ఎండి.మంజూర్, కొండవేణ ఓదెలు,అల్లం పద్మ,దేవునూరి రజిత,పల్లె ప్రతిమ,గంట పద్మ అధ్వర్యంలో గ్రామపంచాయతి పరిదిలో ఆదివారం రోజున తెలంగాణ దశాబ్ది ఉతవాలలో భాగంగా తెలంగాణ మంచినీళ్ళ పండగను ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తాగునీటి సమస్యతో దశాబ్దాల పాటు ఇబ్బందులు పద్ద ప్రజలకు స్వరాష్ట్రం లో మిషన్ భగీరథతో సీఎం కేసీఆర్ శాశ్వత పరిష్కారం చూపించారన్నారు.పల్లెలు,పట్టణాలు అనే తేడా లేకుండా దేశంలోనే ఎక్కడలేని విధంగా ప్రతి ఒక్క ఇంటికి ఉచితంగా స్వచ్ఛమైన,సురక్షితమైన తాగునీటిని అందిస్తున్నది తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి,జెడ్పిటీసి,ఎంపిటీసీలు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,అంగన్‌వాడి,ఆశా వర్కర్లు,ప్రజలు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయానికి ఆషాడం

- భక్తులు లేక వెలవెలబోతున్న క్యూలైన్లు

వేములవాడ, ప్రభాతవార్త :

ఆషాడమాసం ప్రారంభమవడంతో పవిత్ర పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయం భక్తులు లేక వెలవెలబోయింది. ఆలయంలోని క్యూలైన్లన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. నిరంతరం భక్తజన సందడిగా కనిపించే ఆలయం నెలరోజుల పాటు ఆషాడమాసం కొనసాగనుండడంతో ఆలయం ఆవరణ, పరిసర ప్రాంతాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి.

# చెల్పూర్ పురాతన శివాలయం జీర్ణోద్ధరణకు 25లక్షలు మంజూరు





- ఆలయ పూజారికి అనుమతి పత్రం అందజేసిన విప్ ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ పాత తాలుక పరిధిలోని అతిపెద్ద మేజర్ గ్రామపంచాయితి అయిన చెల్పూర్ గ్రామపంచాయితిలో అతి పురాతనమైన శివాలయం 1285వ సంవత్సరంలో అప్పటి పల్లవ రాజులు, కాకతీయుల కాలంలో ఈ ఆలయాన్ని పూర్తిగా రాతితో నిర్మించారు. ఆ కాలంలో నిర్మించినట్లు ఆలయంలోని శిలాశాసనంల ద్వారా తెలుస్తున్నది. గత 20సంవత్సరాలుగా ఈ ఆలయ పున: నిర్మాణం (జీర్ణోద్ధరణ) కొరకు గ్రామస్తులు ఎన్ని మార్లు పాలక ప్రభుత్వాలకు విన్నవించినప్పటికి ఎలాంటి సహాకారం లభించలేదు. తెలంగాణ రాష్ట్ర 10వ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డికి శివాలయ అభివృద్ధి కమిటీ పాలకవర్గం, గ్రామస్తులు, ఆలయ ప్రధాన పూజరి ఉదయమర్రి కృష్ణమూర్తి శర్మ, బస్మాంగులం శంకరయ్య చేసిన కృషి ఫలించింది. రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖ నుండి విప్ కౌశిక్‌రెడ్డి ఆలయ పున: నిర్మాణానికి ప్రభుత్వం నుండి 25లక్షల రూపాయలు మంజూరు చేయించి, అనుమతి పత్రాలను ఆలయ పూజరులకు గ్రామసదస్సులో విప్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి పూజరులకు అందజేసారు. 800 సంవత్సరాల పైచిలుకు చరిత్ర ఉన్న ఈ పురాతన శివాలయానికి కరీంనగర్ జిల్లా పరిధిలో విశేషమైన ఆధరణ ఉంది. ఈ ఆలయంలో మూడు శివలింగాలు, మూడు నంది విగ్రహాలు భక్తులకు దర్శనమిస్తాయి. ఆలయ ప్రాంగణంలో శ్రీ కనకదుర్గ అమ్మవారు, మహాకాళి అమ్మవార్లు భక్తులకు దర్శనమిస్తుంటారు. ఈ ఆలయంలోని మూలవిరాట్ వి గ్రహాలతో పాటు ఆలయం మొత్తం రాతితో నిర్మితమై ఉంటుంది. ప్రతియేటా మహాశివరాత్రి శ్రావణ మాసం పర్వదినాలలో మహాదేవునికి మహాన్యాస రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఉంటారు. ప్రతి యేటా శ్రావణమాసంలో వనభోజనాలకు వెళ్లే గ్రామంలోని సుమారు మూడువేల కుటుంబాలు ఆలయంలోని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించి వనబోజనాలకు బయలుదేరుతారు. శివకళ్యాణం, రుద్రహోమం, అగ్నిగుండాలు ప్రతియేటా నిర్వహిస్తుంటారు. ఆలయం పున: నిర్మాణానికి ఈ ప్రాంతంలోని శివభక్తులే కాకుండా హైద్రాబాద్ ప్రాంతంలోని శివ భక్తులు ఆలయానికి హితోదికంగా సహాకరించడానికి ముందుకు వస్తున్నారు. ఈ ఆలయాన్ని తమిళనాడుకు చెందిన స్థపతులు (ఆర్కిటిక్)లచే నమూనాలు రూపొందించారు. కోటి రూపాయల ఖర్చుతో ఆలయాన్ని మహోన్నతంగా నిర్మించడానికి భక్తులు ముందుకు వస్తున్నారు. ఈ ఆలయాన్ని వందల సంవత్సరాలుగా ఎంతో మంది రాచరిక కుటుంబాలు, ఈ ప్రాంతానికి చెందిన ప్రజలు ఇప్పటికి ఎనిమిది తరాల వారు మహాశివున్ని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు, పాడి పంటలతో ఈ ప్రాంతం సస్యశామలంగా తులతూగుతున్నది. ఈ ఆలయ నిర్మాణంలో శివభక్తులు పాలుపంచుకుని ఈ పార్వతి పరమేశ్వరుల ఆశీస్సులు పొందాలని అర్చకులు ఉదయమర్రి కృష్ణమూర్తి శర్మ, బస్మాంగులం శంకరయ్యలు విజ్ఞప్తి చేసారు. ఆలయానికి నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, హుజురాబాద్ మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు ఇరుముల్ల రాణి సురేందర్‌రెడ్డి, పొలంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, పంజాల సదానందం గౌడ్‌లకు ఆలయ అభివృద్ధి కమిటీ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జిల్లా కెడిసిసి చైర్మన్ పింగిలి రమేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## తాజా కేసు మాత్రమే కాదు...
# గత యుఎపిఎ కేసులన్ని ఎత్తివేయాలి

- సిపిఐఎంఎల్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** తాజా కేసు మాత్రమే కాదు... గత యుఎపిఎ కేసులన్ని ఎత్తివేయాలని సిపిఐఎంఎల్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాడ్వాయి పోలీస్ స్టేషన్‌లో గత ఏడాది నమోదై, తాజాగా సంచలనం సృష్టించిన ఉపా కేసును ఎత్తివేసేందుకు ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చిన్నట్లు వార్తలు తెలుపుతున్నాయని అన్నారు. రానున్న ఎన్నికల దృష్ట్యా జరుగబోయే రాజకీయ నష్టాన్ని పరిగణలోకి తీసుకొని ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ నిర్ణయం తీసుకొని ఉంటారని, కానీ తాజా కేసు ఒక్కటే కాదు కనీసం డజనుకు పైగా ఇటువంటి ఎఫ్ఐఆర్‌లు చేస్తూ ఒక్కొక్క ఎఫ్ఐఆర్‌లో వందలాది మందిపై తీవ్ర వాద నిరోధక చట్టం పరిధిలోకి వచ్చే నేరాలను పోలీసులు ఇష్టారాజ్యంగా మోపుతున్నారని అన్నారు. ఎంత సులువుగా వారు ఆ పని చేయగలరో ఈ తాజా కేసే ఉదాహరణని అన్నారు. ఏ నేరం చేయకపోయినా కేవలం రాజకీయ దృక్పథానికి సూత్రపాయంగా అనుకూలురు అయినంత మాత్రానా యుఎపిఎ కేసులు బనాయించకూడదని, ప్రభుత్వం పౌరుల భావ ప్రకటనా స్వేచ్ఛను గౌరవిస్తూ రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలని డిమాండ్ చేశారు.

## మున్సిపల్ వాటర్ ట్యాంక్ వద్ద టిఎల్‌పి నేతల నిరసన



**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో తాగునీటి దినోత్సవం కాదు... మంచినీటి కరువు దినోత్సవం పేరిట కార్యక్రమాన్ని చేపట్టారు. గోదావరిఖని శారదానగర్‌లోని మున్సిపల్ వాటర్ ట్యాంక్ వద్ద ఆదివారం టిఎల్‌పి రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు భాజా వెంకటేష్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తాగునీటి దినోత్సవం పేరుతో వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఉత్సవాలు నిర్వహిచడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తలాపున గోదావరి నది ఉన్నప్పటికీ గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత ప్రజలు మంచినీరు దొరకక అల్లాడుతున్నారని, మొన్ననే 11వ వార్డులో ప్రజలంతా మహిళలతో బిందెలు పట్టుకొని రోడ్డు మీద బైఠాయించి నిరసన తెలిపారని గుర్తు చేశారు. సింగరేణి యాజమాన్యం సప్లై చేస్తున్న మంచినీరు రంగుతో కలుషితమ ఐన నీరు వస్తుందని, ప్రజాలు, కార్మిక సంఘాలు, కార్మికులంతా నిరసన తెలిపారని చెప్పారు. రామగుండం కార్పొరేషన్‌లోని అన్ని డివిజన్లకు స్వచ్ఛమైన నీరు అందించాలని, వాటర్ ట్యాంకర్‌లపై జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చిట్యాల మోహన్ రెడ్డి, చెరుకు పైడి, జి.అఖిల్ వర్మ, జక్కం కవిత, పొన్నం రజిత, జనగాం లింగయ్య, వడిత్య కిషోర్ నాయక్, మంద మొగిలి, గుండ్ల పోచం, జె.కిరణ్ కుమార్, రాజశేఖర్, రాజేందర్, కొమురయ్య తదితరులున్నారు.

## ఏఎల్‌పి గనిని సందర్శించిన
# పెద్దపల్లి డిసిసి వైభవ్ గైక్వాడ్



**రామగిరి-ప్రభాతవార్త:** పెద్దపల్లి డిసిసి వైభవ్ గైక్వాడ్ ఐపిఎస్ ఆదివారం అడ్రియాల లాంగ్‌వాల్ గనిని సందర్శించారు. గని కార్యాలయంలో ఏపిఏ జిఎం కె.వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ అధికారి కె.నాగేశ్వర్ రావు లు గని లో బొగ్గు ఉత్పత్తి కోసం వాడుతున్న యంత్రాల గురించి, రక్షణ చర్యల గురించి డిసిసి కి విరించారు. అనంతరం వారు గని లోపలికి వెళ్ళి ఎయిర్ చిల్లింగ్ ప్లాంట్, షెరార్ యంత్రం మొదలగు యంత్రాలను ఉపయోగించే విధానాన్ని పరిశీలించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఏఎల్పి భూగర్భ గనిలో అత్యుత్తమ టెక్నాలజీ గల యంత్రాలతో బొగ్గు ఉత్పత్తి చేయడం చాలా అభినందిల్చాల్సిన విషయం అన్నారు. వారితో పాటు సీఐ మహేష్.ఎస్సై రవి ప్రసాద్, ఎస్ఓఎం జనార్ధన్, మేనేరు తిరుపతి తదితరులు ఉన్నారు.

## కోరుట్లలో బీజేపీ జెండా ఎగురవేస్తాం



**కోరుట్ల, ప్రభాతవార్త:** రాబోయే రోజుల్లో కోరుట్ల నియోజకవర్గంలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో సైతం బీజేపీ జెండా ఎగురవేస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ అన్నారు. మల్లాపూర్ బీజేపీ మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్, బీజేవైయం మండల ఉపాధ్యక్షుడు మధు ఆధ్వర్యంలో బీజేపీలో చేరగా వారికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నీతిమంతమైన సుపరిపాలకి ఆకర్షితులౌతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ అవినీతివంతమైన అసమర్ధ నిజాం పాలనకి ఏ మాత్రం తేడాలేని పాలనకు ప్రజలు విసిగిపోయారన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ నాయకులు పీసరి నర్సయ్య, బూత్ అధ్యక్షుడు సారుగు దేవయ్య, ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల శ్రీనివాస్, యూసుఫ్‌నగర్ సర్పంచ్ తుక్కారాంగౌడ్, పట్టణ కార్యదర్శి ఎర్ర రాజేందర్, భూక్య దేవీలాల్, దామోదర్, గంగాధర్, తిరుమల్, నాగరాజు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలను దర్శించుకున్న ప్రభుత్వ విప్

**వీణవంక, ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి నాలుగు రోజుల క్రితం తన కాన్వాయ్ ప్రమాదానికి గురై సురక్షితంగా బయటపడడంతో గ్రామ దేవతల అనుగ్రహంతోనే సురక్షితంగానే ఉన్నానని విశ్వసించిన విప్ ఆదివారం వీణవంక మండల కేంద్రంలోని గ్రామ దేవతలైనా భూ లక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి, పోచమ్మలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.



# మంత్రి చేతుల మీదుగా అవార్డు ప్రదానం



**కోరుట్ల, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించే పట్టణ ప్రగతి దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ ప్రగతి అవార్డులను ప్రభుత్వం ప్రకటించింది. ఈ రెండు అవార్డులు కోరుట్ల మున్సిపాలిటీ సొంతం చేసుకోగా, పారిశుద్ధ విభాగంలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్వాహణపై వచ్చిన అవార్డును ఇటీవల మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అందుకున్నారు. సెంట్రల్ మీడియన్ ప్లాంటేషన్‌పై వచ్చిన మరో అవార్డును అటవీ శాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డును తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ లావణ్య, కమీషనర్ అయాజ్‌లు అందుకోనున్నారు.

# మిషన్ భగీరథతో ఇంటింటి త్రాగునీరు అందించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం





## - ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథతో రాష్ట్రంలో ఇంటింటికి త్రాగునీటిని సరఫరా చేయడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. ఆదివారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలోని వాటర్ ఫిల్టర్ ఫ్లాంట్ ఆవరణలో నిర్వహించిన తెలంగాణ మంచి నీళ్ళ పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు జడ్పిచైర్‌పర్సన్ దావ వసంతో కలిసి పాల్గొన్నారు. ఈమేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు త్రాగునీటి అవసరాలకు ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలు, దూరదృష్టితో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్ల ద్వారా ప్రతి ఒక్కరికి 100లీటర్ల శుద్ధమైన త్రాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు.5 మున్సిపాలిటిలకు, 497 అవాసాలకు మంచినీరు సరఫరా చేయడం జరుగుతున్నదని 1430 కోట్లతో పనులు చేపట్టినట్లు తెలిపారు. సాంకెతిక సమస్యలు వచ్చినప్పుడు అధికారులకు తెలియజేయాలని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న నీటిని ప్రతి ఒక్కరు తాగాలని తెలిపారు. అనంతరం జడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాకముందు నీళ్ళ ప్రతిచోట ఉండేదని, ప్రతి ఇంటికి నీటి సరఫరా కార్యక్రమం మిషన్ భగీరథను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. 2015సం.లో ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం ద్వారా మహిళలు సంతోషం వ్యక్తం చేశారాని నాణ్యత ప్రమాణాలతో కూడిన శుద్ధమైన నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నిత్యం మన ఇంటి ముందు గోదావరి జలాలు వస్తున్నాయని అపర భగీరథుడు మన ముఖ్యమంత్రి కెసిఆర్ అని అభివర్ణించారు. భావితరాల వారికి కూడా శుద్ధమైన నీటిని అందించాలని తెలిపారు. స్థానిక సంస్థల కలెక్టర్ మంద మకరంద మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంతో శుద్ధి చేసిన మిషన్ భగీరథ నీటిని ప్రతి ఒక్కరు తాగాలని ఆర్వో, సాధారణ నీటిని వినియోగించడం ద్వారా కలిగే న్టాలను, మిషన్‌భగీరథ నీటి వినియోగం ద్వారా కలిగే లాభాలను వివరించారు. మిషన్ భగీరథ నీరు త్రాగడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించడానికి డబ్బా ప్లాంట్ వద్ద సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తాను శిక్షణలో ఉన్నప్పుడు మిషన్ భగీరథ నీటి వినియోగంపై ప్రయోగత మ్కంగా పరిశోధించానని తెలిపారు. అంతకుముందు ఫిల్టర్ ఫ్లాంట్ ప్రాంతాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వినోద్‌కుమార్, కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపాలిటి చైర్మెన్‌లు అన్నం లావణ్య, రాణవేని సుజాత, జడ్పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు, కోరుట్ల, మెట్‌పల్లిమున్సిపల్ కమీషనర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రోడ్ల మరమ్మత్తులకు ఇంకేన్నాళ్లు

### - బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషానీ రామచంద్రం

### - మానకొండూర్ బిఎస్పి ఆధ్వర్యంలో ధర్నా



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ మండల కేంద్రంలోని తూర్పు దర్వాజ నుండి పల్లె మీది చౌరస్తా వరకు పాడైపోయిన రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని బిఎస్పి ఆధ్వర్యంలో ఆదివారం రోడ్డుపై భైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిషాని రామచంద్రం మాట్లాడుతూ మండలం కేంద్రంలో ప్రధాన రహదారిపై పడ్డ గుంతలతో ప్రజలు ఇబ్బంది పడుతున్న రోడ్లను మరమ్మత్తు చేయడంలో ఎమ్మెల్యే, స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నియోజకవర్గంలోని ఏం సాధించారని ఉత్సవాలు జరుపుతున్నారని అన్నారు. ఉత్సవాల పేరు మీద ప్రజల సొమ్ముతో పార్టీ ప్రచారం చేసుకోవడానికి సిగ్గులేదా అని విమర్శించారు. అక్రమ ఇసుక, అక్రమ భూదందాలు చేస్తూ గ్రామాల అభివృద్ధిని మరిచిపోయిన ఎమ్మెల్యేకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఇప్పటికైన ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంపత్, అంజయ్య, కనుకుంట్ల ఓదెలు, దాసరి కొమురయ్య, ప్రధాన కార్యదర్శి అరెల్లి రాజు, కార్యదర్శి గన్నారం రమేష్, కొండపల్కల సెక్టార్ కమిటీ అధ్యక్షుడు వాసాల భానుచందర్, ఊటూర్ సెక్టార్ కమిటీ అధ్యక్షుడు కొమ్మగల్ల సాయికృష్ణ, దేవంపల్లి బూత్ కమిటీ అధ్యక్షుడు రేణికుంట ఆంజనేయులు, పొట్టల అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటి అడ్వాన్స్‌డ్ ఫలితాలలో అల్ఫోర్స్ చారిత్రాత్మక విజయం






**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** ఆదివారం ప్రకటించబడిన ఐఐటి అడ్వాన్స్‌డ్-2023 ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో అద్భుత ర్యాంకులు సాధించారు. బి.లోకేష్ 115వ ర్యాంకు సాధించగా, ఏ.ఇషాంత్‌రెడ్డి 282వ ర్యాంకు, అభిరామ్ 305వ ర్యాంకు, శవిప్రితమ్ 467వ ర్యాంకు, వాగ్దేవి 660వ ర్యాంకు, వివేక్‌వర్ధన్ 916వ ర్యాంకు, బి.ప్రవీన్ 1012వ ర్యాంకు, సాయిచరణ్ 1176వ ర్యాంకు, గౌతమ్ 1245వ ర్యాంకు, రీషి 1297వ ర్యాంకు, అభినయ్ 1331వ ర్యాంకు, కౌశిక్ 1365వ ర్యాంకు, అనుధీప్ 1413వ ర్యాంకు, ఏ.వంశీకృష్ణ 1905వ ర్యాంకు, రోహిత్ 1956వ ర్యాంకు, శ్రీనివాసన 2040వ ర్యాంకు, శ్రీహర్ష 2173వ ర్యాంకు, ఉజ్వల్ 2257వ ర్యాంకు, సంపత్ 2282వ ర్యాంకు, వేణుగోపాల్ 2363వ ర్యాంకు, టి.వైష్ణవి 2390వ ర్యాంకు, అభినవ్ 2488వ ర్యాంకు, ప్రణతి 2808వ ర్యాంకు, అఖిల్ 2951వ ర్యాంకు, బి.శ్రీజిత్ 3064వ ర్యాంకు, శ్రీపదన్ 3423వ ర్యాంకు, వినయ్‌రాజ్ 3499వ ర్యాంకు, అధిత్య 3518వ ర్యాంకు, కుష్‌లాహూటి 3585వ ర్యాంకు, శ్రీచరణ్ 3769వ ర్యాంకు, మహాసీత 3784వ ర్యాంకు, ఎన్.విష్ణుతేజ 3982వ ర్యాంకు, అఫ్తాభ్ 4186వ ర్యాంకు, ప్రసూన 4500వ ర్యాంకు, కె.సాయిదిక్షిత్ 4576వ ర్యాంకు, బి.ఆసూశ్రీ 4589వ ర్యాంకులు సాధించారని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు. ఐఐటి అడ్వాన్స్‌డ్ 2023లో అద్భుత ర్యాంకులు సాధించిన అల్ఫోర్స్ విద్యాలర్లుకు, వారి తల్లిదండ్రులకు ఈ సందర్భంగా మన:స్ఫూర్తిగా అభినందించారు. ఇంతటి విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మానకొండూర్‌లో మంచినీళ్ల పండుగ వేడుకలు



**మానకొండూర్, ప్రభాతవార్త :** తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా మండల పరిధి గ్రామాలలో ఆర్డబ్ల్యూఎస్(మిషన్ భగీరథ), గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మంచినీళ్ల పండుగ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా అందిస్తున్న తాగునీటి ప్రాముఖ్యతను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు వివరించారు. గ్రామాల్లోని ప్రజలకు సేవలందిస్తు గ్రామపంచాయితీ పంప్ ఆపరేటర్, అంగన్వాడీ, మహిళ సంఘం వివోలకు ఘనంగా సన్మాం చేశారు. ముందుగా వేడుకల సందర్భంగా రంగురంగులతో ముగ్గులు వేసి, పల్లెల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రోడ్డ పృథ్వీరాజ్, రుద్రవరం లక్ష్మీసాయికుమార్, ఎలగందుల సుదర్శన్, పావని శ్రీనివాస్‌రెడ్డి, వసంతవీరయ్య, దీపలక్ష్మణ్, ఉపసర్పంచ్ నెల్లి మురళి, పిట్టల మధు, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, అర్డబ్ల్యూ ఎస్ఎఈఎల్, శిరీష, సిసిలు, పంచాయితీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్‌మెంటార్ టు గెదర్ భాగస్వామ్యం తెలంగాణ యువతకు మార్గదర్శకం

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** ఆదివారం స్థానిక అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల అతిధ్యంలో టాస్క్, మెంటార్ టుగెదర్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో మెంటార్ టుగెదర్ ద్వారా సర్టిఫికెట్ ప్రధాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. టాస్క్, మెంటార్ టుగెదర్ అసోసియేట్ డైరెక్టర్ జీన్‌పాల్, ప్రాజెక్ట్ మేనేజర్ బాలు ప్రవరాఖ్య, టాస్క్ రీజినల్ మేనేజర్ జి.గంగాప్రసాద్ పాల్గొన్నారు. మెంటార్ టుగెదర్ ద్వారా మెంటార్‌షిప్ పూర్తి చేసుకొన్న 100 మంది విద్యార్థులకు వి.రవీందర్‌రెడ్డి సర్టిఫికెట్స్‌ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జీన్‌పాల్ మాట్లాడుతూ.. 36 తెలంగాణ గవర్నమెంట్, ప్రైవేట్ ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలలు రిజిస్టర్ అయ్యాయని, దాదాపు 10వేల విద్యార్థులు మెంటీగా ట్రైనింగ్ పూర్తి చేసుకొన్నారని తెలిపారు. అత్యధికంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న అల్ఫోర్స్ విద్యార్థినులు అభినందనీయులు అని బాలు ప్రవరాఖ్య చెప్పారు. యువత ఆలోచనలను రూపు దిద్దుతూ మెంటార్ టుగెదర్ చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని వి.రవీందర్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో టీపీఓ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి, అక్షయ వుమెన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.శైలజ, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.






# జెఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో పారమిత ప్రతిభ

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** జెఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో పారమిత విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పారమిత పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్‌రావు తెలిపారు. జూన్ 2023లో జరిగిన అడ్వాన్స్‌డ్ పరీక్షలో మొదటి బ్యాచ్‌లోని పారమిత హరిటేజ్ పాఠశాల నుండి 14 మంది విద్యార్థులు జెఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాయగా ముగ్గురు విద్యారులు ఐఐటీలో సీటు పొందే అర్హత సాధించారు. కేతిరెడ్డి హర్షవర్ధన్ ఆల్ ఇండియా 4415 ర్యాంకు సాధించగా, కందుకూరి అభిజ్ఞ ఆల్ ఇండియాలో 5229 ర్యాంకు, ఎం.తేజేశ్వర్ ఉత్తమ ప్రతిభ కనబరచారు. ప్రత్యేక శిక్షణ ద్వారా ఐఐటీ ఆశయాలను సహకరం చేయడంలో పారమిత ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. అలాగే అధ్యాపక బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పాఠశాలల డైరెక్టర్ రశ్మిత, అనుకర్‌రావు, ప్రసూన, వినోద్‌రావు, వి.యు.ఎం.ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, సమన్వయకర్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రాన్ని ఏం ఉద్ధరించారని దశాబ్ది ఉత్సవాలు

**- జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్**



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
రాష్ట్రాన్ని ఏం ఉద్ధరించారని దశాబ్ధి ఉత్సవాలు జరుపుకుంటున్నారని జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మీరు చేసేవి దశాబ్ధి ఉత్సవాలు కాదని ప్రజలను మరోసారి దగా చేసేందుకే ఈ ఉత్సవాలంటూ ధ్వజమెత్తారు. దశాబ్ధి ఉత్సవాల పేరుతో సిఎం కేసీఆర్ ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నారని అన్నారు. రైతులకు రుణమాఫీ చేయకుండా, రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయకుండా, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను పంచకుండా ఉత్సవాలను చేసుకోవడానికి ఈ ప్రజా ప్రతినిధులకు చిత్త శుద్ధి ఉండాలన్నారు. జమ్మికుంటలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను నిర్మాణాలను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కాంట్రాక్టర్ జేబులు నింపడానికే నిర్మించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో ఓడిపోతారేమోనని ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారని, చేసిన అప్పులు చాలక, ఉత్సవాల పేరుతో మరింత అప్పులు చేస్తున్నారని తెలిపారు. వడ్లు అమ్ముకున్న డబ్బులు రాక రైతులు ఇబ్బందులు పడుతుంటే ఉత్సవాలు జరుపుకుంటారా...?? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ లీడర్లు ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని అన్నారు. మరికొద్ది రోజుల్లో మా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధుల ఇండ్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. రాబోయేది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు నాగరాణి శర్మ, కవిత, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా కవి మిట్టపల్లి సురేందర్ ను ఘనంగా సన్మానించిన

## జాతీయ కళా రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు)



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట పట్టణంలోని ప్రభు ఆర్ట్స్ గ్యాలరీకి విచ్చేసిన ప్రజా కవి నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్ ను జాతీయ కళా రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ కళా రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు), సీనియర్ జర్నలిస్ట్ పబ్బు శ్రీనివాస్ మాట్లాడుతూ.... మారుమూల ప్రాంతంలో పుట్టి తన ప్రతిభ పాట వాళ్ళతో అంచలంచెలుగా ఎదిగి తనకంటూ ఒక సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నడని అన్నారు. అదే విధంగా ప్రజలను చైతన్యం చేసే విధంగా తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ఎన్నో పాటలు రాశారని ముఖ్యంగా " రాతి బొమ్మల్లోనా కొలువైన శివుడా అంటూ శివున్ని " ప్రశ్నించిన విధానం ఆనాటి తెలంగాణ ఉద్యమానికి ఎంతో ప్రేరణగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో గాయకుడు దొగ్గల శ్రీధర్, దొడ్డి రాజేందర్, పచ్చిమట్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు అంబాల రాజు, ఎండి సందాని, శ్రీనివాస్, సరిగొమ్ముల రఘుపతి, మిట్టపల్లి మిత్ర మండలి వ్యవస్థాపక అధ్యక్షులు పుల్ల సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## హరిపురంలో తెలంగాణ మంచినీళ్ళ పండుగ

**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండలం హరిపురం గ్రామంలో దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం తెలంగాణ మంచి నీళ్ళ పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిడివో సత్తయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ.... మంచినీళ్ళను శుభ్రపరుస్తున్న తీరును వివరించి ఇంటింటికి నల్లాల ద్వారా సరఫరా అవుతున్న మిషన్ భగీరథ నీళ్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో అబ్దుల్ వాజీద్, సర్పంచ్ గుండేటి మధు యాదవ్, వార్డు సభ్యులు మారబోయిన సాయిలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు నూనె పద్మ, సిఏ శ్రీలత, అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.



## పోతిరెడ్డిపల్లి కుంట నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్న కాంట్రాక్టర్

**- ఆందోళనలో సమీప గ్రామవాసులు**



**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో మేదికుంట నుండి అదే గ్రామంలో చెక్ డ్యాం నిర్మాణంకై రెండు రోజులుగా తిప్పర్ల ద్వారా మట్టిని కాంట్రాక్టర్ తరలిస్తున్న దీని సంబంధిత అధికారులు సమీప గ్రామ వాసులు ఎందుకు తరలిస్తున్నారని నిలదీసిన, ఐబి అధికారుల అనుమతి తోనే తరలిస్తున్నామని దాటవేశారు. చెరువులో మట్టిని నిబంధనలకు విరుద్ధంగా తీస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామంతో పాటు గ్రామ పరిసరాల్లో పనులు జరిగిన ఐబి అనుమతి పేరుతో తరలిస్తున్నారని, వర్షకాలంలో భారీ వర్షాలకు కుంట ఉప్పొంగి సమీప గృహాలు మునిగే ప్రమాదముందని బెంబెలెత్తి పోతున్నారని, మట్టిని తరలింపును నిలిపివేసి అక్రమార్కుల పై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులను వివరణ కోరగా స్పందించలేదు.

## ఒంటిపూట బడులు నిర్వహించాలి

**రామడుగు ప్రభాతవార్త:**
వేసవి వడగాల్పుల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని మరి కొద్ది రోజులపాటు విద్యాశాఖ అధికారులు ఒంటిపూట బడులను నిర్వహించాలని గోపాల్‌రావుపేట సర్పంచ్ కర్ర సత్యప్రసన్న వెంకటరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల విద్యార్థులు తొందరగానే అలిసిపోయి అనారోగ్యానికి గురువుతున్నారని దీంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల హాజరు శాతం కూడా తక్కువగా నమోదవుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఒంటిపూట బడులు నిర్వహించడానికి విద్యాశాఖ అధికారులకు ఆదేశాలివ్వాలని కోరారు.

## బిజేపి నేతల అల్పాహార కార్యక్రమం



**రామడుగు ప్రభాతవార్త:**
భారత ప్రధాని నరేంద్రమోడి పాలన తొమ్మిది సంవత్సరాలు విజయవంతంగా పూర్తి అయిన సందర్బంగా మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజేపి నాయకులు మండల కేంద్రంలో సామూహిక అల్పాహార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన పథకాల గురించి, వివరించి రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, జిల్లా ఉపాధ్యాక్షులు మేకల ప్రభాకర్ యాదవ్, జిల్లా కోశాధికారి వైద రామనుజం, పెరుక శ్రావణ్, మండల అద్యక్షులు ఒంటెల కర్నాకర్ రెడ్డి, మావురం సుదర్శన్ రెడ్డి, కోల అశోక్, గుడి రవీందర్ రెడ్డి, రేకులపల్లి రవీందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిగులు పనులకు నిదులు మంజూరు



**రామడుగు ప్రభాతవార్త:**
మండలంలోని మోతే గ్రామంలో గౌడ సంఘం మిగులు పనులు ఎస్‌డిఎఫ్ నిధుల నుండి 4 లక్షలు, మోతె గ్రామ దళిత సంఘానికి డిఎమ్ఎఫ్‌టి నిధుల నుండి 4.60 లక్షల రూపాయల నిధులను చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మంజూరు చేసినట్లు ఎంపిపి కలిగేటి కవిత పేర్కొన్నారు. ఈ మేరకు సంబందిత ప్రొసిడింగ్ పత్రాలను ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అందజేశారు. గ్రామాల అభివృద్ధి కోసం అడగగానే నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఊకంటి చంద్రారెడ్డి, వార్డు మెంబర్ బండారి ప్రవీణ్, నాయకులు సంపత్, మునిందర్, నరేష్, దళిత కుల సంఘం పెద్ద మనుషులు బడుగు లింగయ్య, గజ్జల కొమురయ్య, నేరేళ్ల నర్సయ్య, దాసరి రవీందర్, తాండ్ర లింగయ్య, నేరేళ్ల లచ్చయ్య, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మంచినీళ్ళ పండగా దినోత్సవం.

**తిమ్మాపూర్ ప్రభాతవార్త:**
తెలంగాణరాష్ట్ర ఆవిర్బావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని రేణికుంట గ్రామంలో మిషన్ భగీరథ వాటార్ ట్యాంక్ దగ్గర సర్పంచ్ బోయిని కొంరయ్య ఆద్వర్యంలో మంచినీళ్ల పండుగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు, గ్రామంలోని మహిళలు ,విద్యార్దినీలు అందరూ మంచినీళ్ల పండుగ సందర్బంగా రకరకాల రంగులతో ముగ్గులు వేసి,స్వీట్లు పంపిణి చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు.అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహంచారు.ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి సర్పంచ్ బహుమతులను ప్రధానం చేశారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలి

**- సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి వ్యాప్తంగా పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు కోల్ ఇండియా మాదిరిగా సింగరేణిలో చెల్లించాలని, 2014 సంవత్సరం నుంచి కోల్ ఇండియా చెల్లిస్తున్న హైపవర్ కమిటీ వేతనాలు కోల్ ఇండియా సర్క్యూలర్ ప్రకారం సింగరేణిలో చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్టు మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ రామగుండం ముఖ్య కార్యకర్తల సమావేశం గోదావరిఖనిలోని బిఎంఎస్ కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 26, 2022న డిప్యూటీ సెంటర్ లేబర్ కమిషనర్ హైదరాబాద్‌లో జరిగిన ఒప్పందం ప్రకారం బోనస్ పెంచేందుకు ఒక రోజు కమిటీ వేసి పర్యవేక్షించి బోనస్ చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన యాజమాన్యం ఇప్పటి వరకు అమలు పరచకపోవడం కంపెనీ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అన్నారు. కాంట్రాక్టు కార్మికులను శ్రమదోపిడీకి గురి చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ జీవో నెంబర్ 22ను అమలు చేస్తామని ఆదేశాలు జారీ చేస్తామని, ఒప్పందం అమలు చేయాలని, సింగరేణి కార్మికుల మాదిరిగా సింగరేణి ఆసుపత్రిలో కాంట్రాక్టుకార్మికులకు, కార్మిక కుటుంబ సభ్యులకు వైద్యం అందించే విధంగా సంబంధిత అధికారుల ద్వారా ఆసుపత్రి ఫ్యామిలీ బుక్ రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు సారంగపాణి, మాదాసు రవీందర్, గాజుల వెంకటస్వామి, ఆకుల హరిష్, సాయవేణి సతీష్, వడ్డెపల్లి కుమారస్వామి, అరుకాల ప్రసాద్, పెంచాల వెంకటస్వామి, తాట్ల లక్ష్మయ్య, పల్లె శ్రీనివాస్, పోతరాజు భాస్కర్, తుమ్మ గట్టయ్య తదితరులున్నారు.

# చైతన్యయుతంగా నూతన సమాజ నిర్మాణం కోసం పోరులో నడవాలి

**- సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న**

గోదావరిఖని, ప్రభాతవార్త.




చైతన్యయుతంగా నూతన సమాజ నిర్మాణం

కోసం పోరులో నడవాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న పిలుపునిచ్చారు. గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన పివైఎల్ జిల్లా ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఆటంకం, భవిష్యత్‌కు విఘాతంగా, కుటుంబాలకు అవరోధంగా ఉంచుకున్న చెడు మార్గాన్ని విడనాడి, భవిష్యత్ తరాలకు ముఖ్యంగా ప్రజలకు అండగా నిలిచి, ప్రజలను అన్ని విధాలుగా పట్టి పీడిస్తున్న అసమానలతో కూడుకున్న దోపిడీకి గురి చేస్తున్న పాలన వర్గ విధానాలను వ్యతిరేకిస్తూ, నూతన సమాజదోపిడీ రహిత ప్రజా రాజ్య నిర్మాణం కోసం పోరులో నడవాలని రాజన్న పిలుపునిచ్చారు. ఈ నెల 25న అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేట్ భగత్‌సింగ్ భవన్‌లో జరిగే ప్రగతి శీల యువజన సంఘం పెద్దపల్లి జిల్లా మహాసభ నిర్వహించడం జరుగుతుందని, మహాసభలో యువతీ, యువకులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నాయకులు కాజీపేట ధర్మేందర్, ఆరుముళ్ల తిరుపతి, బొంతు ఆనంద్, సమ్మెట తిరుపతి, దూలం సతీష్, తిప్పని రాంకీ, ఆర్.మల్లేష్, కుమార్, ఓ.సుధాకర్ తదితరులున్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని పిఆర్‌టియు టిఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్, ప్రధాన కార్యదర్శి గండు కృష్ణమూర్తి అన్నారు. అనేక రోజులుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని, ప్రమోషన్ ట్రాన్స్‌ఫర్ విషయంలో కోర్టు కేసు ఉన్న సందర్భంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించి ప్రమోషన్ ట్రాన్స్‌ఫర్ల షెడ్యూల్ వెంటనే ప్రకటించే విధంగాప్రభుత్వం స్పందించాలని, లేకుంటే వెంటనే రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు భారీ ఉద్యమం తప్పదని హెచ్చరించారు. అనేక విషయాల్లో ప్రభుత్వానికి చేదోడుగా వాదోడుగా ఉన్న ఉపాధ్యాయ లోకానికి చులకనగా చూస్తూ అనే విషయాల్లో ఉపాధ్యాయ సమస్యలను విస్మరించడం ప్రభుత్వానికి తగదని అన్నారు. సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్మాణం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేస్తామని, ప్రజా సంక్షేమం పట్ల అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడంలో దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయుల సంక్షేమం పట్ల దృష్టి సారించాలని కోరారు.

## బిసి రుణాల గడువు పొడగింపు అభినందనీయం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



వెనుకబడిన తరగతుల అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశ పెట్టిన రూ.లక్ష ఆర్థిక సహాయం గడువు తేదీని పెంచినందుకు గాను మహనీయుల ఆశయ సాధన సమితి తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కైలాసం మాట్లాడుతూ తహశీల్దార్ కార్యాలయాల్లో సాంకేతిక సమస్యల కారణంగా కుల, ఆదాయం ధ్రువీకరణ పత్రాల మంజూరీలో జాప్యం జరుగుతుందనే విషయాన్ని పరిగణలోకి తీసుకొని దరఖాస్తు ఆన్‌లైన్‌లో చేసుకునే గడువును పెంచి బిసిలకు ఉపశమనం కలిగించడం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి కైలాసం కృతజ్ఞతలు తెలిపారు.

## ఆత్మహత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి..

తిమ్మాపూర్, ప్రభాతవార్త

నిన్న గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామంలో ప్రియుడి చేతిలో కూతురు మోసపోగా అవమాన ంతో ఆత్మహత్య చేసుకున్న బండి సారవ్వ మృతికి కారణమైన చాద బాపురెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు పారునంది జలపతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన బండి సారవ్వ సమ్మయ్యదంపతుల కూతురు లతను ప్రేమిస్తున్నానని మాయమాటలు చెప్పి ,తక్కువ కులం అని అమ్మాయి పెళ్లికి ఒప్పుకోలేక వేరే అమ్మాయితో పెళ్లి చేసుకొని ఆ కుటుంబానికి అన్యాయం చేసిన గ్రామానికి చెందిన చాద బాపురెడ్డిని కఠిన శిక్ష పడేల శిక్షించాలని,వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేసి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.




## కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో కౌన్సెలర్ దున్నపోతుల రాజయ్య ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు విజ్జన్నకు మంగలహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికలలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి మేనిఫెస్టోలో అందరికీ లబ్ధి చేకూరే విధంగా పథకాలను రూపొందించారని, ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని అక్కున చేర్చుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, కుమార్, కిషోర్, చిలుక సతీష్, యూత్ నాయకులు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సెక్యూరిటీ ఆఫీసర్లతో చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ఇల్లందు గెస్ట్‌హౌస్‌లో డైరెక్టర్ పాఅండ్ ఫైనాన్స్ బలరాం (ఐఆర్ఎస్) ఆదేశాల మేరకు చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ హనుమంత రావు, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శశిధర్ రాజు రామగుండం, బెల్లంపల్లి రీజియన్ల సెక్యూరిటీ అధికారులతో ఆదిఆవరం సమావేశం నిర్వహించారు. సెక్యూరిటీ సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని ఏరియాలలో ఇల్లీగల్‌గా ఆక్రమించుకున్న క్వార్టర్స్ వివరాలు, ఎస్టేట్ సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. సింగరేణిలో పని చేస్తున్న అమాయకపు కార్మికుల నుంచి దళారులు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ డబ్బులు తీసుకోవడం, మెడికల్ అన్‌ఫిట్ చేస్తామని డబ్బులు తీసుకొని కార్మికులను మోసం చేస్తున్న వారిపై నిఘా ఉంచి వారిపై పోలీస్ కేసులు నమోదు చేసి చట్టపరమైన శిక్ష విధిస్తామని తెలిపారు. ఏరియాలలో జరుగుతున్న కోల్ ట్రాన్స్‌పోర్ట్, దొంగిలించిన సొమ్ము రిపోర్ట్ తెలుసుకొని తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో సెక్యూరిటీ అధికారులు ఎం.వీరారెడ్డి, వెంకట మోహన్, లక్ష్మీనారాయణ, మురళీక్రిష్ణ, రరవి, వరప్రసాద్ తదితరులున్నారు.

# హరిపురంలో కమ్యూనిటి అవగాహన సదస్సు



**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని హరిపురం గ్రామంలో ఎస్ఐ రామకృష్ణ సిసి కెమెరాలు, సైబర్ క్రైం, షీ టీం, డైల్ 100, నకిలీ విత్తనాలు, గంజాయి అదే విధంగా మత్తు పదార్థాల నియంత్రణ జనరల్ ఎలక్షన్ పై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ.... సమాజంలో ఒక వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడితే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ఎప్పటికప్పుడు వారిలో వస్తున్న మార్పులను గమనిస్తూ ప్రాథమిక స్థాయిలో గుర్తించినట్లయితే వాటి బారి నుండి వారిని కాపాడవచ్చాన్నారు. ప్రస్తుత రోజుల్లో అన్ని ప్రాంతాల్లో గంజాయి లేదా మత్తు పదార్థాల వినియోగం అధికంగా కావడంలో నేడు ఇది సామాజిక సమస్యగా పరిగణించబడుతోంది. ఇలాంటి సామాజిక సమస్యల్ని రూపుమాపడంలో అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాల్సి ఉంటుందని, ఇందులో భాగంగా ఎవరైనా గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, నకిలీ విత్తనాలు రవాణా, ఐడి లిక్కర్ వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా ఎవరినైనా గమనిస్తూ వెంటనే 100 నెంబర్ కి ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కావున గంజాయి రహిత ప్రాంతంగా గుర్తింపబడటంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు. మహిళలపై నేరాలను, సైబర్ క్రైం వంటి నేరాలను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని అలాగే ప్రతి గ్రామంలోని ఇంపార్టెంట్ ప్రదేశాల్లో సిసి కెమెరాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, నకిలీ విత్తనాలు రవాణా, ఐడి లిక్కర్ సరఫరా, ఉత్పత్తి చేసిన వారిపై ఉక్కుపాదం మోపి వారి మీద షీట్లు కూడా ఓపెన్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ, హరిపురం గ్రామ సర్పంచ్ గుండేటి మధు యాదవ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, పోలీస్ సిబ్బంది, గ్రామ యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం కృషితో ఆర్థికంగా ఎదగాలి

**- ట్రెసా అసోసియేట్ అధ్యక్షులు పి. రాజ్‌కుమార్**



**రామడుగు ప్రభాతవార్త:**
స్వచ్ఛంద సంస్థల సహకారంతో తక్కువ కాల వ్యవధిలో స్వయం ఉపాధి చేపట్టి మహిళలు స్వయం కృషితో ఆర్థికంగా ఎదిగి కుటుంబానికిఅండగా నిలువాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) అసోసియేట్ అధ్యక్షులు రామడుగు మండల తహసీల్దార్ పి. రాజ్‌కుమార్ అన్నారు.రైజింగ్ సన్ యూత్ క్లబ్ ఉమెన్ వెల్ఫేర్ సొసైటి సంయుక్త ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మహిళలకు రెండు నెలలపాటు ఉచిత కుట్టు మిషన్ శిక్షణను ఏర్పాటు చేయగా శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయం ఉపాధి పట్ల ఆసక్తి కలిగిన యువతులకు మహిళలకు డిమాండుకు కలిగిన కుట్టు శిక్షణతో మహిళా సాధికారితకు దోహద పడిందని ఆర్థిక, సామాజిక, చైతన్యానికి మహిళలే మొదటి మెట్టు అని పేర్కొన్నారు. మహిళలు తమకు తాము ఆర్థిక స్థితిగతులను అభివృద్ధి పరుచుకోగలమన్న ఆత్మ విశ్వాసానికి శిక్షణలు తోడ్పడుతాయని తెలిపారు. కుటుంబ శ్రేయస్సు కోసం పరితపించే మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు స్వచ్ఛంద సంస్థలు ఉచిత శిక్షణలతో ముందుకు రావడం ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోని మహిళలను యువతులను గురించి శిక్షణ పొందేలా ప్రోత్సహించిన నిర్వాహకులను అభినందించారు. గత ఏప్రిల్ 15 నుంచి జూన్ 17 వరకు రెండు మాసాల వ్యవధిలో 38 మందికి పూర్తి స్థాయి కుట్టు (టైలరింగ్) శిక్షణను హెల్పింగ్ హార్ట్ ఫౌండేషన్, వి4 నీడి సంస్థ రామడుగు గ్రామ పంచాయితీ సహకారంతో తాము ఉచితంగా ఈ శిక్షణను అందజేసినట్లు నిర్వాహకులు రైజింగ్ సన్ యూత్ క్లబ్ అధ్యక్షులు జిల్లా ఉత్తమ యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్ సామాజిక కార్యకర్త జెట్టిపల్లి అనిల్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంజాల ప్రమీల జగన్‌మోహన్ గౌడ్, ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటి చైర్మెన్, టైలరింగ్ ట్రైనింగ్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కె. మాధురి, చిలుముల రమేష్, రైజింగ్ సన్ యూత్ క్లబ్ ప్రతినిధులు మహేష్ జేరిపోతుల, గజ్జెల మహేష్, వర్లపల్లి మహేష్‌లు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సామాజిక సేవను బాధ్యతగా గుర్తించాలి



**రామడుగు ప్రభాతవార్త:**
సామాజిక సేవను ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా గుర్తించి గ్రామాలలో పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలను పొందాలని దర్మపురి ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ బి రెడ్డి ప్రేమ్‌సాగర్ రెడ్డి కోరారు. మండలంలోని వెదిర గ్రామ శ్రీ వినాయక రెడ్డి సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేశోరామ్ సిమెంట్ ఫ్యాక్టరీ కంపెనీలో మేనేజర్‌గా పదవి బాధ్యతలు నిర్వహించి పదవి విరమ పొందిన వంచ వెంకట్ రెడ్డి, మండల స్థాయి ఉత్తమ అంగన్‌వాడి టీచర్‌గా అవార్డు అందుకున్న అంగన్‌వాడిటీచర్ వంచ బాగ్యరాణి లకు ఆదివారం సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిరెడ్డి ప్రేమ్‌సాగర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగం చేస్తూ ప్రజలకు సేవలు అందించడం దేవుడు ఇచ్చిన గొప్ప వరం అని అలాంటి అవకాశాన్ని ప్రతి ఉద్యోగిసద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వంచ సుదర్శన్ రెడ్డి, శ్రీ వినాయక రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షులు రాళ్లబండి శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు వంచ రాజిరెడ్డి, రాళ్లబండి సంతోష్ రెడ్డి, రిటైర్డు ఆర్టీసి ఉద్యోగి వంచ కిష్టారెడ్డి, గంగాధర ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు రాళ్ల బండి జనార్దన్ రెడ్డి, వెదిర గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులువంగల భూమిరెడ్డి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బీసీల పోరాట ఫలితమే నిరంతర ప్రక్రియ



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
బీసీల పోరాట ఫలితంగానే బీసీలకు లక్ష రూపాయల సాయం నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం ప్రకటించిందని, బీసీ పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ పోశెట్టి అన్నారు. బీసీ రుణసాయం నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా భైంసా పట్టణంలో పత్రికా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు రుణసాయం నిరంతరం ప్రక్రియగా ప్రభుత్వం ప్రకటించడానికి స్వాగతిస్తున్నామని ఆదేవిధంగా కొన్ని కులాలకు కాకుండా బీసీలోని అన్ని కులాలకు రుణసాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీల పోరాటానికి తలొగ్గి రాష్ట్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని మార్చుకుందని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలోనే బీసీ ఓట్లను కాపాడుకోవడానికి ఇలాంటి కపట ప్రేమను చూపిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీలపై నిజమైన ప్రేమ ఉంటే బీసీబంధు పథకాన్ని అమలు చేయాలని, రానున్న ఎన్నికలలో బీసీలకు 60 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కిష్టయ్య, ఎల్లప్ప, గురప్ప, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## మడిపల్లిలో ఘనంగా మంచినీళ్ళ పండుగ



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో మంచినీళ్ళ పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మిషన్ భగీరథ మంచినీళ్ళ పండుగ సందర్భంగా గ్రామంలో గ్రామ సర్పంచ్ మూగల పరుశురాములు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ పంచాయతీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మంచినీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సిఎం కేసీఆర్ పటిష్టమైన చర్యలు తీసుకున్నారని అన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందించి తెలంగాణ ప్రజల కష్టాలు తీర్చిన ఘనత సిఎం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూగల పరుశురాములు, ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ, ప్రత్యేక అధికారి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ ఖరాటే దినోత్సవం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
నిర్మల్ పట్టణంలో తెలంగాణ ఖరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ కరాటే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, తల్లితండ్రుల సమక్షంలో కేక్ కట్‌చేసి సంబరాలు జరిపారు. శిక్షకులు అమ్ముల భూషణ్ ప్రపంచ స్థాయిలో కరాటే విద్య ప్రామర్యం పొంది, ప్రఖ్యాతిగాంచిన కళగా అభివృద్ధి చెందిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ దశాబ్ది వేడుకల్లో నీళ్ల పండుగ



**రామడుగు ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మిషన్ భగీరథ నీళ్ల పండుగ వేడుకలను రామడుగు కోరుటపల్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి కలిగేటి కవిత లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆడపడుచుల త్రాగునీటి కోసం బిందెలు చేత పట్టుకుని ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రతి ఇంటికి కులాయిని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. అనంతరం మిషన్ భగీరథ అధికారులు మంచినీళ్ల ప్రాముఖ్యత, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి మహిళలకు వివరించారు. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పంజాల ప్రమీల జగన్‌మోహన్ గౌడ్, మన్నేదర్శన్‌రావు, పంచాయతి కార్యదర్శి రాజు, అంగన్‌వాడి టీచర్ మన్నే అమృతరావు, కరోబార్ మహేశ్వరి, గ్రామ ఇంచార్జ్ ఎన్ఐ విఆర్ఏ శైలజ, ఆశవర్కర్ శాంత, పంచాయతి సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలు

**ఎలిగేడు, ప్రభాతవార్త :** ఎలిగేడు మండలంలోని అన్ని గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంచినీళ్ల పండగ సందర్భంగా కార్యక్రమంలో భాగం గా అన్ని గ్రామాలలో జెండా ఎగర వేయడం జరిగింది. గ్రామాలలో ర్యాలీలు తీయడం జరిగింది. గ్రామాలలో మంచినీటి ట్యాంకుల దగ్గర తోరణాలతో అలంకరించి, ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వ డం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పి వైస్ చైర్మన్ మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో, ఎంపీవో, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ అధికారులు, ప్రత్యేక పంచాయతీ కార్యదర్శులు, గ్రామ స్థాయి సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.



# మడిపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**- సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన అమెరికా వైద్యుడు డాక్టర్ నేరెళ్ళ దామోదర్ - పుట్టిన ఊరికి సేవ చేయడం ఆనందంగా ఉంది - అమెరికా వైద్యుడు డాక్టర్ నేరెళ్ళ దామోదర్**



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** పుట్టిన ఊరికి సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందని అమెరికా వైద్యుడు డాక్టర్ నేరెళ్ళ దామోదర్ అన్నారు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో అమెరికా వైద్యులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 2వ విడత ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మడిపల్లి గ్రామానికి చెందిన సుమారు 190 మందికి వైద్యులు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా అమెరికా వైద్యుడు డాక్టర్ నేరెళ్ళ దామోదర్ మాట్లాడుతూ.... భారతదేశ మూలానికి చెందిన అమెరికా వైద్యుల సంఘం గ్రామీణ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమంలో భాగంగా భారతదేశంలో గ్రామ దత్తత పథకం కింద 61వ గ్రామంగా మడిపల్లి గ్రామం ఎంపిక కాగా గత జనవరి నెలలో మొదటి విడత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. తన తల్లిదండ్రులు స్వర్గీయ నేరెళ్ళ రాధమ్మ - రామస్వామి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరంలో 190 మందికి గుండె సంబంధిత, జనరల్ వ్యాధులు, పీడియాట్రిక్, మధుమేహం, ఆర్థోపెటిక్ అనేక ఆరోగ్య సంరక్షణ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు, అమెరికా వైద్యుడు డాక్టర్ నేరెళ్ళ దామోదర్ ఎండి, తెలంగాణ రాష్ట్ర ఆర్థోపెడిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ విజయ భాస్కర్, ఆర్థోపెడిక్ ఐఎంఏ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు రాంకిరణ్, హుజురాబాద్ జమ్మికుంట ఐఎంఏ అధ్యక్షులు పిల్లల వైద్యులు అంకం సుధాకర్, ఐఎంఏ నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సుమన్ కుమార్, ఐఎంఏ స్టేట్ మెంబర్ ఖమ్మం ఆర్థోపెడిక్ డాక్టర్ బిఎస్ రావు, డాక్టర్ వరంగల్ డయాబెటిక్ స్పెషలిస్ట్ సాయిని వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్, ఒల్లాల దామోదర్, పొనగంటి మల్లయ్య, ఐలోని సాంబశివ రెడ్డి, ఏఎన్ఎం శ్రీముఖ, ఆశా కార్యకర్తలు సునీత, రమ, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్యాలలో ఇంటింటా మొదలైన ఓటర్ల గుర్తింపు కార్డుల సర్వే



**మల్యాల, ప్రభాత వార్త:** రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రభుత్వం ఓటర్ల జాబితా కసరత్తు మొదలుపెట్టింది. ఈ మేరకు మల్యాల మండలంలో ఓటర్ల జాబితా కార్డుల పరిశీలన కార్యక్రమాన్ని రెవెన్యూ అధికారులు చేపట్టారు. ఇప్పటి వరకు నమోదైన ఓటర్ల జాబితా అందులో స్థానికంగా ఉంటున్న వారు, లేనివారు, చనిపోయిన వారు, కొత్తగా ఓటర్ల నమోదు చేసుకున్న వారి వివరాలను రెవెన్యూ అధికారులు ఇంటింటా తిరిగి సంబంధిత వివరాలను బిఎల్ఓ యాప్‌లో అప్పటికప్పుడే నమోదు చేస్తున్నారు. కొత్తగా ఓటర్ కార్డు పొందిన వివరాలను కూడా ఈ సందర్భంగా రెవెన్యూ అప్పటికప్పుడే ప్రత్యేక యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. అంతేకాకుండా చనిపోయిన వ్యక్తుల కార్డులను తొలగించి వాస్తవికంగా ఓటు హక్కు కలిగిన ఇండ్ల వివరాలు కూడా ప్రతి ఇంటికి తిరిగి రెవెన్యూ సిబ్బంది వివరాలను నమోదు చేస్తున్నారు.

## జమ్మికుంటలో ఘనంగా మంచినీళ్ళ పండుగ

**- మంచినీటి కొరత తీర్చిన ఘనత సిఎం కేసీఆర్ దే**

**- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత నీటి కొరత లేకుండా చేసిన ఘనత సిఎం కేసీఆర్ కే దక్కుతుందని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం మంచినీళ్ళ పండుగ సందర్భంగా జమ్మికుంట పట్టణానికి నీటి సరఫరా చేస్తున్న వాటర్ ట్యాంక్ ను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితులను తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిస్థితులను ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మీసేకాలం వచ్చిందంటే త్రాగు నీరు కోసం అనేక ఇబ్బందులు ఉండేవని అన్నారు. ఇప్పుడు మిషన్ భగీరథ ప్రాజెక్టుతో ఇండ్లలోకి మంచినీరు వస్తుందని ఆయన అన్నారు. మహిళలకు తాగునీటి కష్టాలు తప్పించిన ఘనత సిఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, కమిషనర్ బి. శ్రీనివాస్, కౌన్సిలర్లు పాతకాల రమేష్, కుతాడి రాజయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి, డిఈ ప్రభాకర్, ఏఈ చంద్రకళ, వాటర్ సప్లయి సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి రహిత సమాజాన్ని నిర్మిద్దాం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** హెచ్ఐవి రహిత సమాజాన్ని నిర్మిద్దామని డాక్టర్ రవీంధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం వడ్యాల్ తండా గ్రామంలో 85 మందికి హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. హెచ్ఐవిపై అవగాహన కల్పించారు. ఎయిడ్స్ బారిన పడకుండా ప్రజల్ని అప్రమత్తం చేయాలని సూచించారు. హెచ్ఐవి లేని సమాజ ఆవిర్భావానికి ఆరోగ్య శాఖతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూలబాయి, ఉప సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి, డిఎస్ఆర్‌సి కౌన్సిలర్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్‌రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పి లక్ష్మి, ఏఎన్ఎం భూలక్ష్మి, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ వెంకటరమణ, ఆశా కార్యకర్త సునీత, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనగర్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** నిర్మల్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీ నూతన కార్యవర్గాన్ని ఆది వారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొద్దుల భాను చందర్, ప్రధానకార్యదర్శిగా రాకేష్‌సింగ్, గౌరవ అధ్యక్షులుగా ఉమాపతి గౌడ్, కోశాధికారిగా సాయినాథ్, ఉపాధ్యక్షులుగా రాజేశ్వర్, భూమేష్, కార్యదర్శులుగా సాయి ప్రసాద్, తిరుపతి, ప్రచార కార్యదర్శిగా రాపెల్లి సత్యం, సలహాదారులుగా సూర్యకుమార్, మస్కుడ్ రెడ్డి, లోకరాం సాగర్ వర్మ, శ్రీనివాస్, శంకర్ రావులు ఎన్నికయ్యారు. కాలనీ అభివృద్ధి కొరకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఎలక్షన్ ఆఫీసర్లు రేగుంట రాజేశ్వర్, పేయింట్ ప్రసాద్‌లు కార్యవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు.

# లేఅవుట్ లేని అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామపంచాయతీ శివారులో బటర్ ఫ్లై ఎస్టేట్స్ అండ్ రిసార్ట్స్(శ్రీవనం) పేరుతో నెలకొల్పిన అక్రమ లేఔట్ వెంచర్ పై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ తరుపున డిమాండన చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ మహిళా జోనల్ కన్వీనర్ మద్దెల భవాని, మాజీ జిల్లా అధ్యక్షులు జాగిరి రాజేష్ మాట్లాడుతూ ఈ అక్రమ వెంచర్‌కు ఎలాంటి అను మతులు లేవు సుమారు 100 ఎకరాలలో చుట్టూ మామిడి తోటల మధ్య లో ప్రతి ఆదివారం రియల్ ఎస్టేట్ వ్యాపా రులు, రియల్ ఏజెంట్లు కుమ్మక్కై ఈ మామిడి తోటలోకి ప్రజలను ఆహ్వానించి తమ మోసపూరిత మాటలతో నమ్మబలికి వారికి విందులు, వినోదాలు ఏర్పాటు చేసి కోట్ల రూపా యలు దండు కుంటున్నారు. ఈ తతంగమంతా అధికార పార్టీ ఎమ్మెల్యే, జెడ్పిటిసిలు, సర్పంచుల అండదండలతో మూడు పువ్వులు, ఆరుకా యలుగా దందా కొనసాగిస్తున్నారు. రియల్ ఎస్టేట్ ఏజెంట్లు ఈ వెంచర్ డిటిసిపి లేఅవుట్ అప్రూవల్ ఉందని, దానికి నాల కన్వర్షన్, హార్స్ రైడింగ్, ఫంక్షన్‌హాల్, మాటింగ్ స్పాట్, ఫిలిం సిటీ డెవలప్‌మెంట్ స్విమ్మింగ్ పూల్, టెంపుల్ ఆహ్లాదకరమైన పెద్ద పార్కులు ఇవన్ని ఉన్నాయని మార్కెటింగ్ మాయ చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. కాని ఏజెంట్లు చెప్పినట్లుగా అక్కడికి వెళ్లి చూస్తే మాత్రం ఇవి ఏవి కనబడవు. అదేవిధంగా ఈ వెంచర్‌లో హై టెన్షన్ విద్యుత్ వైర్లు ఉన్నాయి. ఎటు చూసినా మామిడి తోటలు, విద్యుత్ వైర్లు, దుబ్బ ఎకరాల అసైన్ ల్యాండన కూడా ఉందని ఆరోపిస్తున్నారు. వాగులను అదేవిధంగా శిఖం భూములను కూడా ఇందులో కలిపేసుకుని ఈ దందా నడుపుతున్నారని, అటువైపు ఏ ఒక్క ప్రభుత్వ అధికారి గాని, రెవెన్యూ సిబ్బంది గాని కన్నెత్తి చూడకపోవడం బాధాకరం, ఇప్పటికైనా ప్రజలు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఏజెంట్లు కలిసి చేస్తున్న మోసాలను గమనించి శ్రీ వనం రిసార్ట్స్‌లో ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోవద్దని ప్రజలకు బహుజన సమాజ్ పార్టీ జిల్లా కమిటీ కోరుతున్నాం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మహిళా కన్వీనర్ బొద్దు వినోద, జిల్లా ఉపాధ్యక్షులు నల్ల సందాపన రెడ్డి, మందమర్రి మండల మహిళ కన్వీనర్ ఆసంపల్లి రమ, బత్తుల సరిత, సిద్ధ తదితర నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ సమావేశం

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలం ఈస్‌గాం శివమల్లన్న ఆలయ ఆవరణలో ఆదివారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్గనైజింగ్ సెక్రటరిగా తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ అసోసియేషన్ అభివృద్ధి ఎనలేని సేవలు అందించిన కె. శివకుమార్‌ను అందరూ అభినందించారు. ఎక్స్ సర్వీస్‌మెన్‌కు అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వైస్ ప్రెసిడెంట్ పియ్యూష్ మండల్, జనరల్ సెక్రటరిగా సునీల్ మండల్, ట్రెజరర్‌గా శివప్రసాద్, ఆర్గనైజర్ సెక్రటరిగా వినాయక చాప్లే, అడ్వజర్లుగా ముకేష్ సింగ్, అనురోధ్ సింగ్, నీరజ్‌కుమార్, విజయ్‌కుమార్, బిద్యుత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు కె. శివకుమార్ తెలిపారు.

# జేఈఈ అడ్వాన్స్‌లో బెల్లంపల్లి సిఓఈ విద్యార్థుల విజయం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



ప్రతిష్ఠాత్మకమైన ఐఐటిలో అడ్మిషన్స్‌కై నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్ పరీక్షా ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్(సిఓఈ) బెల్లంపల్లి విద్యార్థులు తమకు తామే సాటిగా నిలిచారు. కళాశాల నుండి 18 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకాగా ఏడుగురు విద్యా ర్థులు క్వాలిఫై అయ్యారు. అం తేకాదు జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి ఔరా అనిపించారు. వీరిలో ఎనగందుల మౌర్య 957 ప్రిపరేటరీ ర్యాంక్‌తో కళాశాల టాపర్‌గా నిలిచాడు. అదే విధంగా సిలివేరు వినయ్ (2027), ముంజం అంజన్న (2191), సొనకాంబ్లే లక్ష్మణ సిద్ధు(2495), బత్తుల కార్తీక్ (3050), అలకాటి గణేష్(5295), గట్టు శ్రీహర్ష(5832)లు జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. జేఈఈ అడ్వాన్స్‌లో బెల్లంపల్లి సిఓఈ విద్యార్థులను జాతీయ స్థాయి ఉత్తమ ర్యాంకులు సాధించేలా తీర్చిదిద్దిన ప్రిన్సిపాల్ ఐనాల సైదులు, అధ్యాపకులు, సిబ్బందిని మంచిర్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్ ఘనంగా సన్మానించారు. ఇక్కడి విదార్థుల విజయాలకు కారణమయిన అధ్యాపకుల కృషిని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ప్రిన్సిపాల్ సైదులు ప్రత్యేక ప్రణాళికతో విద్యార్థులకు విజయాలను రుచిచూపిస్తూ అందని ద్రాక్షగా ఉండే ఐఐటి, డాక్టర్ వంటి కోర్సులకు ఎంపికయ్యేలా ఉత్తమ కార్యచరణతో ముందుకు వెళ్లడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.రాజ్ కుమార్, అధ్యాపకులు చందా లక్ష్మీనారాయణ, నాగిని శ్రీరామదర్శ, సుంకరి అర్జున్, మిట్టా రమేష్, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఉత్సాహంగా మంచినీళ్ల పండుగ

## - గ్రామ గ్రామాల తాగునీటి విషయాలపై సభలు, ర్యాలీలు

కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ, చింతగూడ కోయవాగు, వంజిరి, భట్టుపల్లి, ఈస్‌గాం, కోసిని గ్రామాలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మంచినీళ్ల పండుగను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ గ్రామంలో తాగునీటి విజయాలపై సభలు, ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రాక ముందు నీళ్ల కోసం ప్రజలు ఎట్ల తిప్పలు పడ్డారో రాష్ట్రం వచ్చినంక పరిస్థితి ఎట్లా ఉందనే అంశాలను ఫోటోలు చూపుతూ ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టారు. గ్రామాల్లో ఉన్న నీటి ట్యాంకులకు విద్యుత్ దీపాలు వేసి అందంగా అలంకరించారు. స్కూళ్లలో, పంచాయతీ కార్యాలయాల్లో ముగ్గుల పోటీలు, ర్యాలీలు, సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, ఉపన్యాసం క్యాటగిరీల్లో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతీ ఇంటికి నల్లా ద్వారా శుద్ధి చేసిన నీటి సరఫరా అవుతుందని అన్నారు. తాగునీరు ఇంటింటికి ఇస్తామని ఎన్నికల ముందు సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని, ఈ మేరకు మిషన్ భగీరథ పథకానికి శ్రీకారం చుట్టి హామీ నెరవేర్చారని అన్నారు. కోయవాగు గ్రామంలో సర్పంచ్ చింతపురి లక్ష్మణ్, మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్‌ఖాన్, పంచాయతీ కార్యదర్శి సుస్మిత, కారోబార్ లెండుగురె నాగేశ్వర్‌రావు, వాటర్ మ్యాన్ హఫీజ్, జంషిద్, పెంటపర్తి మల్లేష్, మద్దెల రాంచెందర్, స్వరూప, ఏముర్ల పావని, చింతపురి మల్లేష్, చింతగూడ గ్రామంలో సర్పంచ్ ఆత్రం సంజీవ్, పంచాయతీ కార్యదర్శి కుమ్మరి హరీష్, కారోబార్ మహేష్, గ్రామ పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# అదుపు తప్పి ధాన్యం లారీ బోల్తా

## - డ్రైవర్‌కు స్వల్ప గాయాలు





చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ధాన్యం లోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి బోల్తాపడడంతో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం బండపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని లోడు చేసుకుని వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి రైస్‌మిల్లుకు తరలిస్తుండగా బండపల్లి గ్రామంలో విద్యుత్ వైర్లు తగులుతాయని లారీని తారు రోడ్డు కిందికి దించే క్రమంలో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ సత్తయ్య లారీ క్యాబిన్‌లో ఇరుక్కుపోవడంతో గ్రామస్తులు లారీ అద్దం పగులగొట్టి బయటకు లాగారు. డ్రైవర్ సత్తయ్య తలకు స్వల్ప గాయమైంది. చివరి లోడు కావడంతో లారీలో 850 బస్తాలకు బదులు 960 బస్తాలు లోడ్ చేసినట్లు తెలిసింది. లారీ ఓవర్ లోడ్‌కు తోడు తారు రోడ్డు పోసి సైడ్ బర్మ్ పోయక పోవడంతో తారు రోడ్డు దిగడంతో లారీ అదుపుతప్పి బోల్తాపడిందని గ్రామస్తులు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కులాన్ని ఎస్టీల జాబితాలో చేర్చాలి

బెల్లంపల్లి, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో అణగారిన కులంగా ఉన్న వడ్డెర కులాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ ఏ గ్రూప్ నుంచి తొలగించి ఎస్టీల జాబితాలో చేర్చాలని తెలంగాణ వడ్డెర సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కల్లూరి మల్లేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లా వెంకటేష్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బండలు కొట్టుకొని, మట్టి పనులు చేసుకొని చాలి చాలని జీవితాలు గడుపుతున్న తమ కులాన్ని ప్రభుత్వం ఏనాడు పట్టించుకోవడం లేదన్నారు. తమ కులం బీసీ ఏ గ్రూప్‌లో ఉండటం మూలంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి మూలంగా తాము ఆర్థిక కొట్టుమిట్టాడుతున్నారని స్పష్టం చేశారు. నూతనంగా తెలంగాణ వడ్డెర సంఘం జిల్లా కమిటీని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి ఐలుమల్లు నాయకత్వంలో ఏర్పాటు చేసినట్లు వారు వెల్లడించారు. జిల్లాలో త్వరలో అసెంబ్లి నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కొరకు పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పట్టణ మండల నాయకులు కోట నాగరాజు, పుల్ల పోశం ఆలకుంట కొమురేష్, ముత్యాలు, శివరాత్రి సంజీవ్, కంది ధర్మయ్య, వల్లపు సుధాకర్, కోట కుమార్, కోట కనకయ్య, కోట నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారులు ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండాలి

**- ఏసిపి ఎడ్ల మహేష్**

**- బదిలీపై వెళ్తున్న పోలీసు అధికారులకు ఘన సన్మానం**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన పోలీస్ బదిలీల్లో భాగంగా పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు ప్రదీప్ కుమార్, ఇంద్రసేన రెడ్డి, ఎస్ఐలు రాజేష్, ఉపేందర్, రజవర్ధన్‌లు బదిలీపై వెళ్లగా ఆదివారం వీడ్కోలు సమావేశం పట్టణంలోని రుచి గ్రాండ్ హోటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన అధికారులను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏసిపి ఎడ్ల మహేష్ మాట్లాడుతూ బదిలీపై ఇతర ఠాణాలకు వెళ్లిన పోలీస్ సిబ్బంది సేవలు అభినందనీయమని, ఉద్యోగం ఎక్కడ చేసినా అంకిత భావంతో విధులు నిర్వహించాలని, ఇదే స్ఫూర్తితో ప్రస్తుతం బదిలీపై వెళ్లిన పోలీస్ స్టేషన్లలో కూడా ఉత్తమ సేవలు అందించాలని, అన్ని వర్గాల మన్ననలు పొందాలని పేర్కొన్నారు. ప్రజలతో స్నేహ భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిఐలు అనిల్ కుమార్,



జగదీష్, ఇంద్రసేనారెడ్డి, ప్రదీప్ కుమార్, సత్యనారాయణ, ఎస్ఐలు మహేందర్, విజయేందర్, టి.శ్రీనివాస్, వెంకట కృష్ణ, ధర్మారం ఎస్ఐ శ్రీనివాస్ తదితరులున్నారు.

# చెరువు బాగుంటేనే ఊరు బాగుంటుంది





**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** చెరువు బాగుంటేనే ఊరు బాగుంటుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల అర్బన్ మండల మోతె గ్రామ చెరువుకు రూ.14 లక్షలతో మత్తడి మరమ్మత్తు పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,ఎమ్మెల్సీ ఎల్.రమణ.ఎమ్మెల్యే మాట్లాడుతూ మిషన్ కాకతీయలో నియోజకవర్గంలో 172 చెరువుకు రూ.47 కోట్లతో బాగు చేసుకున్నామని అన్నారు.

**చెరువు బాగుంటేనే ఊరు బాగుంటుంది....:** మోతె చెరువు అభివృద్ధికి గతంలో రూ.36 లక్షలు మంజూరుచేసి అభివృద్ధి చేసుకున్నామని,చింతకుంటను మినీ టాంక్ బండ్‌గా చేసి సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందని,రాష్ట్రంలో గంగపుత్రుల కోసం ఉచిత చేప పిల్లల పంపిణీ,మిషన్ కాకతీయ,మెపెడ్,లైవ్ జాకెట్,వలలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.మోతె గ్రామంలో రైతుబంధు పథకం ద్వారా ఇప్పటి వరకు రూ.6 కోట్ల నిధులు మంజూరు చేశామని,గ్రామంలో 198 మంది బిడి కార్మికులకు ప్రతినెల రూ.11 లక్షలు చొప్పున అందజేస్తున్నామని అన్నారు.అకాల వర్షాలు,ప్రకృతి వైఫరీత్యాల వల్ల కొన్ని చెరువులు మత్తడిలు దెబ్బతిన్నాయన్నారు.ఎల్ రమణతో కలిసి హైదరాబాద్‌లో ఇరిగేషన్ ఈఎన్‌సి దగ్గరికి వెళ్లి పరిస్థితిని వివరించి,నిధుల మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు.గ్రామంలో యాదవ సోదరులకు 80 గొర్ల యూనిట్లు మంజూరుచేశామని,80 మంది ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా 76 లక్షల నిదులు మంజూరయ్యాయని,కులమత బేధం లేకుండా అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. గుల్లపేట్,తిప్పన్నపేట్,గుత్రాజ్‌పల్లి గ్రామంలో చెక్‌డ్యాం నిర్మాణం వల్ల నిండు వేసవిలో కిలో మీటర్ మేర నీళ్ల నిలిచాయన్నారు.తెలంగాణ రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగాయి.గతంలో చెరువులు,కాలువల వద్ద సాగు నీటి కోసం రైతులు మధ్య కొట్లాటలు అయ్యి కేసులు నమోదు అయ్యేవని నేడు ఆ పరిస్థితి లేదని అన్నారు.గొల్లపల్లి రోడ్డులో చేపల మార్కెట్ ఏర్పాటుకు పూర్తి సహకారం ఉంటుందని కలెక్టర్‌తో మాట్లాడడం జరిగిందని అన్నారు.ఎమ్మెల్సీ మాట్లాడుతూ మోతె చెరువు వద్ద ఎమ్మెల్సీ నిధుల నుండి పర్యాటక అభివృద్ధికి రూ.10 లక్షలు మంజూరు చేస్తామని అన్నారు.అన్ని వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు.తెలంగాణలో చేపలు ఉత్పత్తి పెరిగి అందరికీ చేపల మాంసం అందుబాటులో ఉన్నదని అన్నారు.చేపలు ఆరోగ్యానికి మంచిదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి ములసపు లక్ష్మి,జెడ్పిటిసి మహేష్,సర్పంచ్ స్వప్న రాజేశ్వర్‌రెడ్డి,ఎంపిటిసి రాజశేఖర్‌రెడ్డి,ఉప సర్పంచ్ వెంకటేష్,మండల పార్టీ అధ్యక్షులు సురేంధర్‌రావు,మండల రైతుబంధు కన్వీనర్ జుంబర్తి శంకర్,ఎస్ఈ శ్రీనివాస్,ఈఈ ఎహెచ్ ఖాన్,మండల యూత్ అధ్యక్షులు శేఖర్,మండల పార్టీ ఉప అధ్యక్షులు గంగాధర్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముత్తన్న,ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ్ బిక్షపతి,గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రమౌళి,యంపివో సలీం,నాయకులు పోచయ్య, గంగ మల్లయ్య,నాయకులు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.






# అడవులు, వన్యప్రాణుల సంరక్షణలో మీడియాపాత్రికేయుల పాత్ర కీలకం

కడెం, ప్రభాతవార్త :

అడవులు, వన్యప్రాణుల సంరక్షణలో మీడియా పాత్రికేయుల పాత్ర అతి కీలకమని అటవీశాఖ కడెం మండల ఎఫ్ఆర్ఓ అనిత అన్నారు. ఆదివారం కడెం, దస్తురాబాద్ మండలాలకు చెందిన జర్నలిస్టులను కడెం మండలంలోని గంగాపూర్ అటవీ ప్రాంతంలో క్షేత్రస్థాయి పర్యటన కోసం అడవిలోకి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా గంగాపూర్, ఉడుంపూర్, లక్ష్మిపూర్, అడవిలో వన్యప్రాణుల సంరక్షణ కోసం చేసిన ఏర్పాట్లను గడ్డి క్షేత్రాల పట్ల ఎఫ్ఆర్ఓ అనిత జర్నలిస్టులకు వివరించారు. అలాగే అక్కడ నిర్మించిన వాచ్ టవర్ తదితర వాటిని కూడా వారికి చూపించారు. ఉత్తమ బీట్ అధికారి అలీమ్ పలువురు అటవీశాఖ అధికారులు, కడెం, దస్తురాబాద్ మండలాల జర్నలిస్టులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ కరాటే దినోత్సవం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణంలో తెలంగాణ ఖరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ కరాటే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, తల్లితండ్రుల సమక్షంలో కేక్ కట్‌చేసి సంబరాలు జరిపారు. శిక్షకులు అమ్ముల భూషణ్ ప్రపంచ స్థాయిలో కరాటే విద్య ప్రాచుర్యం పొంది, ప్రఖ్యాతిగాంచిన కళగా అభివృద్ధి చెందిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



హెచ్ఐవి రహిత సమాజాన్ని నిర్మిద్దామని డాక్టర్ రవీంధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం వడ్యాల్ తండా గ్రామంలో 85 మందికి హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. హెచ్ఐవిపై అవగాహన కల్పించారు. ఎయిడ్స్ బారిన పడకుండా ప్రజల్ని అప్రమత్తం చేయాలని సూచించారు. హెచ్ఐవి లేని సమాజ ఆవిర్భావానికి ఆరోగ్య శాఖతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూలబాయి, ఉప సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి, డిఎస్ఆర్‌సి కౌన్సిలర్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్‌రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పి లక్ష్మి, ఏఎన్ఎం భూలక్ష్మి, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెట్ వెంకటరమణ, ఆశా కార్యకర్త సునీత, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనగర్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొద్దుల భాను చందర్, ప్రధానకార్యదర్శిగా రాకేష్‌సింగ్, గౌరవ అధ్యక్షులుగా ఉమాపతి గౌడ్, కోశాధికారిగా సాయినాథ్, ఉపాధ్యక్షులుగా రాజేశ్వర్, భూమేష్, కార్యదర్శులుగా సాయి ప్రసాద్, తిరుపతి, ప్రచార కార్యదర్శిగా రాపెల్లి సత్యం, సలహాదారులుగా సూర్యకుమార్, మన్మద్ రెడ్డి, లోక్‌రాం సాగర్ వర్మ, శ్రీనివాస్, శంకర్‌రావులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు భాను మాట్లాడుతూ కాలనీ సమస్యలను పరిష్కరించి, కాలనీ అభివృద్ధి కొరకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఎలక్షన్ ఆఫీసర్లు రేగుంట రాజేశ్వర్, పేయింట్ ప్రసాద్‌లు కార్యవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు.

# ఆర్‌వో కంటే నాణ్యమైన నీటిని మిషన్ భగీరథ కింద ఇంటింటికీ సరఫరా

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**- ముర్మూర్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌లో తెలంగాణ మంచినీటి పండుగ**





**పెద్దపల్లి జిల్లా బ్యూరో/గోదావరిఖని, ప్రభాతవార్త:** ఆర్‌ఓ కంటే నాణ్యమైన నీటిని మిషన్ భగీరథ కింద ఇంటింటికి తెలంగాణ ప్రభుత్వం సరఫరా చేస్తోందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం అంతర్గాం మండలంలోని ముర్మూర్‌లో గల మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద నిర్వహించిన తెలంగాణ మంచినీళ్ల పండుగ దినోత్సవ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణతో కలిసి పాల్గొన్నారు. మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి సురక్షిత తాగునీటి సరఫరా అందడంపై రూపొందించిన వీడియో, ముర్మూర్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నుంచి పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా శుద్ధి చేసిన నీటి సరఫరా అనుసరించే విధానంపై రూపొందించిన వీడియోలను ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేసే మిషన్ భగీరథ నీరు ఆరోగ్యానికి గొప్ప వరమని, శుద్ధి చేసిన నాణ్యమైన నదీ జలాలను ప్రభుత్వం ఇంటింటికి నల్లాల ద్వారా సరఫరా చేస్తుందని అన్నారు. గతంలో తాగునీటి కోసం బోరింగులు, బావుల చుట్టూ తిరిగిచాలా ఇబ్బందులకు గురయ్యామని, నేడు సిఎం కెసిఆర్ అధ్యక్షతు ప్రతి ఇంటికి నల్లాల ద్వారా శుద్ధి చేసిన గోదావరి, కృష్ణ నది జలాలు అందించాలని, ప్రభుత్వం మిషన్ భగీరథ కార్యక్రమాన్ని చేపట్టిందని, దీన్ని పూర్తి చేయడంలో అధికారులు, సిబ్బంది పోషించిన పాత్ర అభినందనీయని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో తెలంగాణ మంచినీటి పండుగను ఘనంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. 2014 క ంటే ముందు గ్రామాల్లో పర్యటిస్తే ఖాళీ బిందెల ప్రదర్శనలు, నాయకుల వాహనాలకు నీటి బిందెలు అడ్డం పెట్టేవారని, జిల్లా అధికారులు ప్రత్యేక బృందాల ద్వారా బోర్లను ఏర్పాటు చేసి సరఫరా చేసే వారని అన్నారు. వీటికి శాశ్వత పరిష్కారం కోసం మిషన్ భగీరథ కార్యక్రమం సిఎం కెసిఆర్ ప్రవేశ పెట్టారని, ఇప్పుడు అప్పటి సమస్యలు ఏమీ లేవని అన్నారు. అంతకు ముందు జిల్లాలో ప్రజాప్రతినిధులు, పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు ముర్మూర్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను సందర్శింపజేసి, నీటి శుద్ధి చేసే ప్రక్రియ వివరించడం జరిగింది. వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ప్రాంగణంలో ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జడ్పిటిసిలు, ప్రజాప్రతినిధులు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, మిషన్ భగీరథ గ్రిడ్ అధికారి కె.పూర్ణ చందర్, మిషన్ భగీరథ అధికారులు, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ప్రాజెక్ట్ మెనేజర్ ఫణీంద్ర, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి

**- వ్యక్తిగత పనులపై పెట్టిన శ్రద్ధ ప్రజల సమస్యలపై చూపని ఎమ్మెల్యే**

**- రానున్న ఎన్నికల్లో తనను గెలిపిస్తే అధికారికంగా సేవలందిస్తా**

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమం 23వ డివిజన్ మేడిపల్లి సెంటర్‌లో నాయకులు తంగల్లపల్లి ప్రకాష్, మరీదు మురళీక్రిష్ణ, ముచ్చకుర్తి రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఎన్టీపీసీ టౌన్ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై, వ్యాపారస్తులను, ప్రతి గడపలోని ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ పాదయాత్ర చేస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాల నిరంకుశ పాలన వైఖరిని ప్రజలకు వివరిస్తూ, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలు, హామీలైన 500 రూపాయలకే గ్యాస్, రైతులకు ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ, కొత్తగా ఇళ్లు కట్టుకునేందుకు 5లక్షలు, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామని, నిరుద్యోగ యువతకు 4వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వడంతోపాటు పేదల బతుకులు మార్చే ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తామని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే వ్యక్తి గత పనులపై పెట్టిన శ్రద్ధ, రైతుల వడ్ల కొనుగోలు చేయాలనే ధ్యాస లేకుండా పోయిందని, దాదాపుగా రెండు నెలలు గడుస్తున్న రైతుల ఖాతాల్లో ఇప్పటి వరకు కూడా డబ్బులు జమా కాకపోవడమే కాక, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కూడా ఇప్పించాలనే సోయి కూడా లేకపోవడంతో ఈ మధ్యన దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనాన్ని పార్టీ కార్యక్రమాల కోసం నిర్వహిస్తున్న తరుణంలో పాలకుర్తి గ్రామంలోని రైతులు ఎమ్మెల్యేను నిలదీశారని గుర్తు చేశారు. దాదాపుగా 25 సంవత్సరాలుగా రామగుండం నియోజక వర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ, నా శక్తి మేర సహాయ, సహకారాలు అందిస్తున్నానని, రాబోయే ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే అధికారికంగా సేవ చేసే అవకాశం వస్తుందని, ఈ ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు మహంకాళి స్వామి, చుక్కల శ్రీను, స్వామి, ఎండి.ముస్తాఫా, గాదం విజయా, మడిపల్లి మల్లేష్, రమేష్, కల్యాణ్, కనకరాజు, సగ్రీన్ బేగం, రషీద్, పప్పి, గౌస్ బాబా, లంబు కిషన్ రెడ్డి, కల్యాణ్, ఈదునూరి రవి, కంక రాజు, ఉప్పుల్ల సురేష్, ప్రసాద రావు, హరి సాయి, రాకేష్, శంకరమ్మ తదితరులున్నారు.

# ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడిని అరికట్టాలి

**- అనుమతి లేని ఆసుపత్రులను మూసివేయాలి**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంతోపాటు వివిధ మండల కేంద్రాల్లో ప్రైవేటు హాస్పిటల్ యజమాన్యాలు, డాక్టర్లు రోగుల నుండి ఇష్టరీతిన, ఇష్టం వచ్చినట్లు ఇబ్బడిముబ్బడిగా అధిక మొత్తంలో డబ్బులు గుంజుతూ, పీల్చి పిప్పి చేస్తున్నారని, జిల్లాలో అనుమతి లేని ప్రైవేటు ఆసుపత్రులను వెంటనే మూసివేయాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ముకుంద లాల్ భవన్‌లో వాసుదేవ మాట్లాడుతూ.. ప్రైవేటు ఆసుపత్రుల్లో డాక్టర్లే మెడికల్ షాపులు, ల్యాబ్లు నిర్వహిస్తూ అవసరం లేకున్నా టెస్టులు చేస్తూ రోగుల నుండి డబ్బులు గుంజుతన్నారని అన్నారు. జిల్లాలో మెడికల్ షాపుల్లో ఫార్మసిస్టులు లేకుండా షాపులు నడుపుతున్నప్పటికి జిల్లాలోని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నాడని, అందుకు కారణం ప్రతి మెడికల్ షాప్ నుండి ప్రతి నెల మాముళ్ళు దండుకుంటున్నారని ఆయన ఆరోపించారు. వివిధ రకాల ఆపరేషన్లు, టెస్టులకు ఎవరికి తోచిన విధంగా వారు ధరలు నిర్ణయిస్తూ రోగులను పీల్చుకు తింటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకొని టెస్టులు అట్లాగే ఆపరేషన్ల ఫీజులు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంట్ సొంతంగా ప్రైవేట్ హాస్పిటల్ నెలకొల్పి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులను తన ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తూ రోగుల నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ డాక్టర్లు ప్రైవేట్ హాస్పిటల్ నడిపించకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనుమతి లేని ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకుని ఎడల సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు యు.శ్రీనివాస్, సుంకరి సపంత్, డినరేష్, పూజ, నాయకులు శ్రీకాంత్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

**నియోజకవర్గంలో 20 దేవాలయాలకు**

# దూప దీపం నైవేద్య పథకం

**- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**



**మెట్‌పల్లి అర్బన్ / మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :** దూప దీపం నైవేద్యం పథకం ఆదాయం లేని ఆలయాలకు రూ.6వేల చొప్పున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజే యనుందని ఇందుకు గాను నియోజకవర్గంలోని 20 దేవాలయాలకు ఇట్టి పథకం వర్తించనున్నట్లు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఇట్టి పథకం ద్వారా ఆలయాలకు రూ.6వేలు అందివ్వగా అందులో రూ.2వేలు ఆలయంలో దూప దీప నైవేద్యాలకు గాను, మిగతా రూ.4వేలు అర్చకులకు అందనున్నట్లు తెలిపారు. అలాగే ఇట్టి పథకం ద్వారా అందించే రూ.6వేలను సిఎం కెసిఆర్ రూ. 10వేలకు త్వరలోనే పెంచనున్నట్లు తెలిపారు. కాగా నియోజకవర్గంలోని మెట్‌పల్లి మండలంలోని వెంకట్రావుపేటలోని శ్రీహరిహర మహాదేవాలయం, మెట్‌పల్లి మండలంలోని ఆరపేటలోని శ్రీలక్ష్మినృసింహదేవాలయం, మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్‌లోని శ్రీ గంగామాత ఆలయం, మెట్‌పల్లి మండలంలోని మేడిపల్లి గ్రామంలోని శ్రీలక్ష్మినృషింహస్వామి ఆలయం, మెట్‌పల్లి మండలంలోని రాజేశ్వర్‌రావు పేటలోని శ్రీరామాలయం, మెట్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీ స్వయంబు దేవాలయం, మెట్‌పల్లి మండలంలోని విట్టంపేటలోని శ్రీరాజరాజేశ్వర దేవాలయం, మెట్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీపాల లింగేశ్వర స్వామి మండలయ్య దేవాలయం, కోరుట్ల మండలంలోని చిన్న మెట్‌పల్లి గ్రామంలోని శ్రీభక్తాంజనేయ స్వామి నామేత శ్రీ కాలభైరవ స్వామి దేవాలయం, కోరుట్ల మండల కేంద్రంలోని శ్రీఅభయ ఆంజనేయ స్వామి దేవాలయం, కోరుట్ల మండల కేంద్రంలోని శ్రీ స్వయంబు సిద్ది వినాయక స్వామి దేవాలయం, కోరుట్ల మండల కేంద్రంలోని శివ పంచాయతన్ భక్తాంజనేయ స్వామి దేవాలయం, మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం, మల్లాపూర్ మండలంలోని గుండంపలి్ల గ్రామంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం, మల్లాపూర్ మడలంలోని వెంపల్లి గ్రామంలోని శ్రీ సంతాన నాగేశ్వర స్వామి దేవాలయం, మల్లాపూర్ మండలం వెంకట్రావుపేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం, ఇబ్రహీంపట్నం మండంలోని తిమ్మాపూర్ గ్రామంలోని శ్రీఆంజనేయస్వామి ఆలయాలకు దూపదీప నైవేద్య పథకం వర్తించనున్నట్లు తెలిపారు.

**కేబుల్ బ్రిడ్జి ప్రారంభ వేడుకల**

# ఏర్పాట్లు పకడ్బందీగా జరగాలి

**- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**

**కరీంనగర్ ప్రభాతవార్త** కరీంనగర్ జిల్లాకే తలమాణికంగా నిర్మించిన కేబుల్ బ్రిడ్జి ప్రారంభ వేడుకలలో ఎటువంటి లోపాలు లేకుండా పకడ్బందీగా జరగాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను, నిర్వాహకులను ఆదేశించారలు. ఈనెల 21న రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌చే ప్రారంభించనున్న కేబుల్ బ్రిడ్జి ప్రారంభ ఎర్పాట్లను పోలీస్ కమీషనర్, ఇతర అధికారులు, నిర్వాహకులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వేడుకలలో స్టేజి ఏర్పాటు మొదలు పార్కింగ్ వరకు ప్రతి ఒక్కటి పకడ్బందీగా జరగాలని సూచించారు. ప్రవేశం నుండి తిరిగి బయటకు వెళ్లేవరకు లోటుపాట్లు లేకుండా చూడాలని, స్టేజి నుండి పార్కింగ్ వరకు ఇరువైపు బ్యారికేడింగ్‌ను ఏర్పాటు చేయాలని, విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం మంచినీళ్ల పండుగ కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి మండలం ఎలగందల్‌లోని 6 ఎంఎల్డి ఫిల్టర్ హౌజ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిపి సుబ్బారాయుడు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, ఎసిపి తుల‌శ్రీనివాస్, కరీంనగర్ ఆర్డిఓ ఆనంద్‌కుమార్, ఇతర పోలీస్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఓపెన్ డిగ్రీలో అడ్మిషన్లు ప్రారంభం

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఓపెన్ డిగ్రీలో ప్రవేశాల గడువు జూలై 31 వరకు ఉందని ఉందని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీలక్ష్మి, కో ఆర్డినేటర్ డాక్టర్ ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు. అన్యయన కేంద్రంలో 2023-24 విద్యాసంవత్సరానికిగాను బీఏ, బీకామ్, బీఎస్‌సీ కోర్సుల్లో అడ్మిషన్లు పొందవచ్చని కూడా తెలిపారు. ఏదైనా ముఖ్య సమాచారం కొరకు స్టడి సెంటర్ నెంబర్:7382929755కి కాల్ చేసి సంప్రదించవచ్చునని తెలియజేశారు.